మినీ అంగన్వాడీ కేంద్రాలు ప్రధాన కేంద్రాలుగా మార్పు

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం: చింతలపూడి నియోజకవర్గంలోని జంగారెడ్డిగూడెం, కామవరపుకోట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో సుమారు 11 మినీ అంగన్వాడీ కేంద్రాలు మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా పదోన్నతి పొందాయి. ఈ సందర్భంగా ఆయా సెంటర్ల కార్యకర్తలకు అపాయింట్మెంట్ లెటర్లను శనివారం చింతలపూడి శాసనసభ్యుడి కార్యాలయంలో శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్, సీడీపిఓ పి.బ్యూల అంగన్వాడీ సూపర్వైజర్లు , కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలు

బండివారిగూడెంలో విజిలెన్స్ దాడులు

విశాలాంధ్ర-టీ నరసాపురం: మండలంలోని బండి వారి గూడెం గ్రామంలో రైతు నందిన వీర భద్రం రెండు సింగిల్ ట్రాన్స్ ఫార్మర్ నుండి అనధికారికంగా వ్యవసాయ బోరుకు విద్యుత్ వినియోగిస్తున్నారనే సమాచారంతో విద్యుత్ విజిలెన్స్ అధికారి ఆదినారాయణ ఆధ్వర్యంలో శనివారం దాడులు నిర్వహించారు.

రైతు వీర భద్రం పై కేసు నమోదు చేసారు. ఈ దాడుల్లో మూర్తి, విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దిష్టి కాదు... దృష్టి సారించాలి

- రైతులకు భరోసా కల్పించలేరా
- పవన్ డైవర్షన్ రాజకీయాలు

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: ఆధునిక సాంకేతిక యుగంలో నడుస్తున్నాం. పూర్వపు మూఢనమ్మకాలకు ఆధారాలను ప్రత్యక్షంగానే ఇస్తున్నాం.సాంప్రదాయ ముసుగులో ఎంతో కొంత మూఢ విశ్వాసానికి రక్షణగానే ఉంటున్నాం.ఈ ప్రస్తావన అంతా ఎందుకు వచ్చిందా అంటే...ఇటీవల కాలంలో ఓ ప్రముఖ వ్యక్తి, ప్రజా ప్రతినిధి, చిత్రాల ద్వారా సమాజాన్ని ప్రభావితం చేసే ఘనుడు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నోట ఓ పాత మాట విన్నాం.....అదే 'దిష్టి' దిష్టి అనే మాట మన ముందు తరం వారు ఎక్కువగా ఉపయోగించేవారు.ఈ మధ్య కాలంలో ఇలాంటి పదం రాలేదు కానీ పవన్ నోట రావడంతో ఆ లోటు తీరి పోయింది. దిష్టి తగిలిందని ఉప్పు చేతుల్లో పట్టుకుని ముఖంపై తిప్పి నిప్పుల్లో పడేసేవాళ్ళు... మన చుట్టూ ఉన్న అనుమానపు లోపాలన్నీ క్లియర్ అయిపోయినట్లు బలంగా నమ్మేవాళ్ళు...కానీ ఇప్పటి కాలంలో ప్రకృతికి సంబంధం లేని వికృతి విధానాలే మరి.....ఏదైనా కార్య సాధన జరిగినప్పుడు ఎవరు దృష్టి తగిలిందో గాని ఇట్లా జరిగిందని తప్పించుకుంటాం. ఒక రకంగా చెప్పాలంటే మనకు నచ్చనప్పుడు... చేయలేనప్పుడు కలిగే భయమే దిష్టి పేరుతో దృష్టికి తీసుకొస్తున్నాం.... యంత్రాలు మంత్రాలు పేరుతో దిష్టి తగిలిందనీ కాలం సాగించుకున్నోళ్లు ఉన్నారు. అంత ఎందుకు యూనివర్సిటీలో కూడా జ్యోతిష్య శాస్త్రం అంటూ కోర్సులు పెట్టి ఫీల్డ్ లోకి వెళ్లే వాళ్ళు ఎందరో...ఆధునిక విజ్ఞాన యుగంలో కారణాలు తెలుసుకుని, పరిష్కారాలను సాధిస్తున్నాం. అయినా మూఢ నమ్మకం వైపు చూస్తున్నామంటే మానవ రహస్యాన్ని భయంతో దాచుకు న్నట్లే.... ఇటీవల రాష్ట్రంలో అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించిన పవన్ కళ్యాణ్ కొబ్బరి చెట్లను పరిశీలించారు. కొబ్బరి రైతు లతో మాట్లాడుతూ కోస్తాలో కొబ్బరి కోతకు తెలంగాణ దిష్టి తగిలిందని, గోదావరి జిల్లాలలో పచ్చదనం వాళ్ల కండ్లల్లో పడి దిష్టితో కొమ్మలన్నీ పోయి మొండాలు మిగిలాయని, తెలంగాణ నేతల దిష్టి ఫలితమే అంటూ వ్యాఖ్యానించారు. దిష్టి అనేది మామూలే అనుకుంటే కారణం గోదావరి జిల్లాల పచ్చదనమే అని చెప్పారు. మీకు జరిగే నష్టానికి నిధులు ఇవ్వడానికి నేను ముఖ్యమంత్రిని కాదనడం ఆశ్చర్యంలో ముంచెత్తింది. ఆర్థిక అంశాలు నేను చూడనని అమాత్యులు సెలవిచ్చారు. నష్టాన్ని రైతులే భరించుకోవా లని మరోకంగా సందేశం పంపారు.

డైవర్షన్ రాజకీయాలు

ఒక నాయకుడు ఇలా మాట్లాడటం రైతుల కష్టాలకు తెలంగాణ కారణం అంటూ డైవర్ట్ చేయడం, నాయకుడికి ఉండే బాధ్యతకు భంగమే..ఎన్నో పుస్తకాలు చదివిన వ్యక్తి, అంతకుమించి ముఖ్యంగా చేగువేరా, పెరియార్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరులను నిత్యం తలుచుకునే పవన్ ఇలా మాట్లాడవచ్చా..! మోడీ మతతత్వ కూటమిలో చేరిన తర్వాత ఈ విధమైన కోణం పవన్ కళ్యాణ్ లో కనిపిస్తుంది. రైతులకు ఇవ్వాల్సిన భరోసాను పక్కనపెట్టి పరోక్షంగా వ్యాఖ్యలు చేయడం వెనుక ఆంతర్యం ఏమిటని పలువురు మేధావులు ప్రశ్నిస్తున్నారు. రైతులకు సమాధానం తెలంగాణ దిష్టి మాత్రం కాదు.. మనం చేయాల్సిన దృష్టి ఉండాలి. ఏదైనా ఒక అంశంపై మాట్లాడేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచన చేసుకోవాలి. కోనసీమతో మాకు ఏమిటి సంబంధం...? కోనసీమ మేము వెళ్లే దానికంటే కోనసీమ నుంచి మా తెలంగాణకు సెటిలర్స్ ఎక్కువ ఉన్నారని,వాళ్ల దృష్టి మాపై పడింది అని తెలంగాణ ప్రజా ప్రతినిధులు వ్యాఖ్యలు చేసే స్థాయికి ఎందుకు తెచ్చుకోవాలి..?

సమస్యలకు పరిష్కారంలో చిత్తశుద్ధి లేదు...

ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించి తమ ఉనికిని కాపాడుకోవడానికి చేసిన ప్రయత్నమే తప్ప మరో అంశం లేదు. రాజకీయాలే తప్ప అసలు సమస్యలపై దృష్టి లేదు. వాతావరణం మార్పులతో వచ్చిన సమస్యకు ప్రాంతీయ విభేదాలతో ముడి పెట్టడం అవగాహన లేమి కొట్టొచ్చినట్లు కనపడుతుంది. రానున్న రోజులలో పవన్ కళ్యాణ్కు ఉన్న అభిమానాన్ని రాజకీయ స్వార్థానికి జోడించడంతో తమ ప్రాధాన్యతను రామే తగ్గించుకున్నారు. తాను ఏ కూటమిలో ఉన్నా మూలమైన అంశం మోడీకి అను కూలంగానే ఉందని వాస్తవికంగా కనపడుతుంది. ఈ సనాతన పవన్ కాషాయం పేరుతో కసాయి ప్రక్రియలకు పూనుకోవడం సరైన చర్య కాదు. సమస్యలపై దృష్టి పెడితే ఇలాంటి దిష్టి వ్యాఖ్యలకు చెక్ పెట్టే అవకాశం ఉంటుంది.

రాజ్యాంగ విలువలను రక్షించడమే అంబేద్కర్కు అందించే అసలైన నివాళి

డేగా ప్రభాకర్,
బండి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-ఏలూరు: రాజ్యాంగ విలువలను రక్షించడమే అంబేద్కర్ కు అందించే ఘనమైన నివాళి అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం ఆర్ఆర్ పేట స్ఫూర్తి భవన్లో శనివారం జరిగింది. అంబేద్కర్ చిత్రపటానికి డేగా ప్రభాకర్ పూలమాల వేసి నివాళి అర్పించారు. డేగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని ప్రజలందరికీ అర్థమయ్యే విధంగా, ఉపయోగపడే విధంగా భారత రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్గా గొప్ప రాజ్యాంగాన్ని తయారుచేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు. భారతదేశంలో ఉన్న భిన్న కులాల మతాల ఐక్యతను కాపాడే విధంగా రాజ్యాంగంలో సోషలిజం సామ్యవాదం అంశాలను పొందుపరిచి భిన్నత్వంలో ఏకత్వాన్ని పరిరక్షించారన్నారు నేడు అధికారంలో ఉన్న బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని భారత రాజ్యాంగం స్థానంలో మనువాద రాజ్యాంగాన్ని అమలు చేస్తామని బహిరంగ వ్యాఖ్యానాలు చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. దేశంలోని దళితులకు పేద వర్గాలకు విద్యా,వైద్యం, ఉపాధి,రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించడం ద్వారా వారి అభ్యున్నతి కోసం కృషి చేశారని కొనియాడారు. భవిష్యత్తు ఉద్యమాలలో అంబేద్కర్ ఆశయాలను సాధించే విధంగా అన్ని వర్గాలను సమీకరించాలని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగ కమిటీ చైర్మన్ గా, న్యాయ శాఖ మంత్రిగా భారత దేశ రాజ్యాంగాన్ని సంపూర్ణంగా తయారు చేసి 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించి 1954 జనవరి 26న రాజ్యాంగాన్ని అమలు జరిపించడంలో అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని అమలు చేయాలని కేంద్రం ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఇటువంటి రాజ్యాంగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు లౌకికవాదులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ అంబేద్కర్ చెప్పినట్లు రాజ్యాంగం మంచిదైతేనే సరిపోదని, దాన్ని అమలు చేసేవారు చెడ్డవారైతే ఫలితాలు చెడుగానే వస్తాయన్నట్లుగా ఈరోజు అధికారంలో ఉన్న బిజెపి,ఆర్ఎస్ఎస్, మతోన్మాద సంఘ్ పరివార్ శక్తులు దేశంలో అసమానతలు రూపుమాపడానికి ప్రజల సమస్యలు పరిష్కరించడానికి పోరాడే ప్రతి వారిని అర్బన్ నక్సలైట్లుగా తీవ్రవాదులుగా చిత్రీకరించడాన్ని దేశ ప్రజలు తీవ్రంగా ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మి ఇందిరా, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు కొంపల్లి కృష్ణమాచార్యులు,జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస డాంగే,కార్యవర్గ సభ్యులు కొల్లూరు సుధారాణి,గొర్లి స్వాతి, కౌన్సిల్ సభ్యులు ఎం.ఏ హకీం, ఉప్పులూరి లక్ష్మి,భవాని,ఆర్టీసీ లైసెన్స్ ఓటర్స్ యూనియన్ అధ్యక్షులు తమ్మిశెట్టి రమణయ్య కోశాధికారి దాసి పల్లి ఆదినారాయణ,ఆల్ ట్రేడ్ మెకానికల్ యూనియన్ అధ్యక్షులు ఉప్పులూరి కేశవరావు,బేతా శంకర్, బుగ్గల ప్రభాకర్,ఆటోనగర్ అధ్యక్షులు అరుణతార నాగేశ్వరరావు,మెకానికల్ యూనియన్ కమిటీ సభ్యులు బందారు రమేష్, పళ్ళెం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

దేశానికి అంబేద్కర్ సేవలు ఎనలేనివి

డీహెచ్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కళింగ లక్ష్మణరావు

విశాలాంధ్ర- పెంటపాడు: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి పెంటపాడు మండలం వల్లూరుపల్లి గ్రామంలో అరుంధతి పేటలో జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు . టిడిపి ఎస్సీ సెల్ పెంటపాడు మండల అధ్యక్షులు మెరుపో సంతోష రావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రచించడంలో ప్రముఖ పాత్ర వహించారని అన్నారు. ఆయన ఈ దేశానికి చేసిన సేవలు గర్వించదగినవి కొనియాడారు. నేటి పాలకులు రోజురోజుకు రాజ్యాంగ హక్కులను విధులను అమలు చేయడంలో నిర్లక్ష్యం ధోరణితో ఉన్నారని విమర్శించారు. రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా ఆర్థిక అసమానతలు తొలగిపోయే వరకు నిరంతరం ప్రజలు చైతన్యవంతులు కావాలని ఆయన అన్నారు మరో ముఖ్య అతిథి పెంటపాడు మండల డిప్యూటీ ఎంపీడీవో వై వి వై యు ప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు మనమందరం కృషి చేయాలని అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.ఈ కార్యక్రమా నికి విచ్చేసిన వల్లూరుపల్లి గ్రామానికి చెందిన విశాఖ స్టీల్ ప్లాంట్ పదవి విరమణ ఉద్యోగి బాదంపూడి రవికుమార్ పిల్లల చదువుకు కావలసిన సామాగ్రి, స్నాక్స్ 50 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాచర్ల కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు అడ్డగర్ల గంగరాజు. కే ఎస్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు మెరుపో జాన్ రాజు బాదంపూడి సురేష్ బాబు సిర్ర శ్రీను, ఆబోతు చంద్రశేఖర్, కలపాల వీర్రాజు, బాదంపూడి సోమరాజు, మల్లిపూడి వాణి తదితరులు పాల్గొన్నారు.

ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో :భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం నాడు ఏఐటీ యుసి అనుబంధ ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏలూరు కోట దిబ్బ లో ఎస్ ఆర్ వన్ వద్ద ఘనంగా జరిపారు. అంబేద్కర్ విగ్రహానికి యూనియన్ సహాయ కార్యదర్శి ఎస్ఎంవి సుబ్బారావు, యూనియన్ నాయకులు ఎంఎస్ బాజీ నూలు పోగు దండలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ. అప్పలరాజు మాట్లాడుతూ భారతదేశ సమగ్రాభివృద్ధికి దోహదపడే విధంగా, దేశంలో ఉన్న అన్ని కులాలు, జాతులు, మతాల మధ్య సామరస్యాన్ని పెంపొందించే విధంగా లౌకిక రాజ్యాంగాన్ని అంబేద్కర్ చైర్మన్గా రూపొందించారని అన్నారు. ఈ కార్యక్ర మంలో పంతం వెంకటేశ్వరరావు, డి వెంకట్, సిహెచ్ శ్రీను, టి.రామారావు, దిలీప్, చంటి తదితరులు పాల్గొన్నారు.



మహోన్నత వ్యక్తి అంబేద్కర్ : ఎమ్మెల్యే రాధాకృష్ణ

విశాలాంధ్ర- తణుకు: భిన్న మతాలు కులాలు వర్గాల హక్కులను కాపాడే విధంగా ఒక మార్గాన్ని నిర్దేశించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి రాధాకృష్ణ, కూటమి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ స్వయంకృషితో ఉన్నత విద్యను అభ్యసించి పేదరికం జయించి దేశానికి ఎన్నో విలువైన సేవలను అందించారని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో ఏఎంసీ చైర్మన్ కొండేటి శివ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, BHIMAVARAM
E.P.NO.15/2020
Between:
Addala Venkatrao ...DHR
And
1.Nethala Rahelamma
(Died & 4 Ors ...JDrs
1.Name & Address of the 3rd JDR:
3.**GOLLA MANIKYAM**,W/o. Yesu raju, D.No.5-43, Yendagandi Village, Undi Mandal, W.G.Dist. (BJCJC)
పై నెంబరు పిటీషన్లో మీరు 3వ JDR అయివుండి, కోర్టు వారు జారీ చేసిన నోటీసును ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున, మీరు **ది.29.12.2025** వ సం॥10.30 గంటల ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు కాగలరని లేని యెడల మీ పరోక్షములో కోర్టు వారు తదుపరి ఉత్తర్వులు జారీ చేయుదురని తెలియపర్చడమైనది.
VUNDAVALLI SATYANARAYANA MURTHY,
B.Com,I.R.P.M, B.L.,
Advocate,
BHIMAVARAM-1
Bhimavaram, Dt.06.12.2025.

అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం కలెక్టర్ అంబేద్కర్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహం వద్ద పుష్ప గుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు వర్గాలు, మహిళల విద్యా వ్యాప్తికి విశేష కృషి చేసిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. భారతదేశ కీర్తిని రాజ్యాంగ నిర్మాణం ద్వారా ప్రపంచ దేశాలకు తీసుకువెళ్లిన ఘనత వీరిదేనన్నారు. అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా తీవ్రంగా పోరాడారని, న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా దేశానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎస్.వి అరుణ కుమారి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, వివిధ ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మా భూమిని మాకు ఇప్పించండి

విశాలాంధ్ర- నూజివీడు :స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఎమ్మెల్యే అయిన తమ తాతకు ప్రభుత్వం అసైన్ చేసి ఇచ్చిన రెండు ఎకరాల సాగు భూమి ఆక్రమణదారుల చెరలో చిక్కుకుని ఉన్నదని తమ భూమిని తమకు అప్పగించాలంటూ సదరు స్వాతంత్ర్య సమరయోధుని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూమి తమదేనని కోర్టు తీర్పు ఇచ్చినా నేటికీ ఆక్రమణదారులు సాగు చేసుకుంటున్నారని, అధికారులు తమ వాదన అర్థం చేసుకొని తమ భూమిని తమకు అప్పగించాలంటూ వారు కోరుతున్నారు. ఈ భూమికి సంబంధించి పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నూజివీడు మండలం సిద్ధార్థ నగర్ గ్రామంలో 1985లో ఎనిమిది మందికి 13 ఎకరాల 25 సెంట్లు భూమి కేటాయించగా అప్పుడు వారు అనుభవించకుండా పలువురికి అమ్ముకున్నారు. దరిమెల పిఓటి యాక్ట్ ప్రకారం క్రయవిక్రయాలు నేరం కాబట్టి వారి వద్ద నుండి రెవెన్యూ అధికారులు మొత్తం 13 ఎకరాలు 25 సెంట్లు భూమిని కొనుగోలు చేసి సాగు చేస్తున్న వారి నుండి స్వాధీనం చేసుకుని ప్రభుత్వ భూమిగా నమోదు చేశారు.అనంతరం మాజీ మంత్రి పాలడుగు వెంకట్రావు సమక్షంలో మాజీ శాసనసభ్యులు భార్య పోతిన పైడమ్మకు రెండెకరాలు,పులి శ్రీకాంత్ కు ఎకరా ఇరవై సెంటు,మారగాని పూర్ణచంద్ర హైమావతికి ఎకరం భూమి కేటాయించారు. ప్రభుత్వం కేటాయించిన వారిని భూములోకి రానివ్వకుండా గతంలో కొనుక్కున్నవారు భూమిని ఆక్రమించి సాగు చేస్తుండగా ఈ తరుణంలో కోర్టును ఆశ్రయించగా కోర్టులో వాయిదాలు నడుస్తున్న తరుణంలో ఆక్రమణదారులు భూమిలో సాగు చేయడం చర్చనీయాంశంగా మారింది.మొత్తం ప్రభుత్వ ఆధీనంలో ఉన్న 13 ఎకరాల 25 సెంట్లు భూమిలో నాలుగు ఎకరాల 20 సెంట్లు భూమి ఎస్సైన్మెంట్ పట్టాలివ్వగా మిగిలిన భూమి కూడా ఆక్రమణలోనే ఉంది. తమకు పట్టాలు,పాసుబుక్కులు ఉన్నా మమ్మల్ని భూమిలోకి రానివ్వకుండా ఆక్రమణదారులు సాగు చేసుకుంటున్నారంటూ ఎస్సైన్మెంట్ పట్టాలు పొందినవారు వాపోతున్నారు. కోర్టులో ఉన్న భూమిలో సాగు ఎలా చేస్తారంటూ రెవెన్యూ అధికారులు తమకు న్యాయం చేయాలంటూ అర్జీ దాఖలు చేశారు.

ఐఎఎల్ డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర -భీమవరం: న్యాయవాదులకు, కక్షిదారులకు, కోర్టు సిబ్బందికి ఐఎఎల్ జాతీయ నాయకులు చలసాని అజయ్ రూపొందించిన కోర్టు డైరీలు ఉపయుక్తంగా ఉంటాయని ఐఎఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు అన్నారు. శనివారం భీమవరంలో ఐఎఎల్ డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరీలో ఎంతో విలువైన సమాచారం ఉందని అన్నారు. కార్యక్రమంలో ఐఎఎల్ పట్టణ కార్యదర్శి వై.వి.ఆనంద్, వీరవల్లి బాబ్జీ, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయుల జీతాలకు శ్రద్ధ చూపాలి

విశాలాంధ్ర -భీమవరం టౌన్: నూతన ఉపాధ్యాయులకు జీతాలు చేసే విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలని భీమవరం ఎస్ టి ఓ కార్యాలయం సిబ్బందికి ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి పెన్మెత్స సాయి వర్మ కోరారు, శనివారం డీఎస్సీ 20 25నూతన ఉపాధ్యాయుల జీతాలు బిల్లులు చేసే విషయంలో తగు శ్రద్ధ చూపాలని వారి జీతాలు చేసే సందర్భంలో వచ్చే లోపాలను ఎప్పటికప్పుడు పరిష్కరించి వారి జీతాలు సక్రమంగా వచ్చేలా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమవరం టౌన్ అధ్యక్షులు డి సుధాకర్ , ప్రధాన కార్యదర్శి యు. రమేష్, వి. సువర్ణరాజు, పిల్ల శ్రీనివాస్, ఉంగరాల బ్రహ్మానందం,కౌరు తిరుపతిరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు పునరంకితం కావాలి

ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య

విశాలాంధ్ర -భీమవరం: అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య అన్నారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయన శనివారం భీమవరం అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ పరివారంతో రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగం పరిరక్షణకు నడుం బిగించాలన్నారు. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలిచి పోయిందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాంప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై.వి.ఆనంద్, నాయకులు చాన్బాషా, తిరుమాని కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

12న అంగన్వాడీల ఆందోళన జయప్రదం చేయండి

విశాలాంధ్ర -చింతలపూడి: అంగన్వాడీలకు వేతనాల పెంపు, సంక్షేమ పథకాల అమలు యాప్ల నిర్వహణకు ఫైవ్ జి ఫోన్లు ఇవ్వాలని కోరుతూ డిసెంబర్ 12వ తేదీన కలెక్టరేట్ల వద్ద జరిగే ఆందోళన కార్యక్రమాలు జయప్రదం చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయుసి అనుబంధం) చింతలపూడి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ఆర్. మరియమ్మ, ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు తొర్లపాటి బాబు పిలుపునిచ్చారు. శనివారం చింతలపూడి సిడిపిఓ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని 2023 డిసెంబర్లో 42 రోజులపాటు చారిత్రక సమ్మె నిర్వహించామన్నారు. సమ్మె ముగింపు సందర్భంగా 2024 జులైలో అంగన్వాడీ వేతనాలు పెంచుతామని ఇతర సమస్యల పరిష్కారం చేస్తామని మినిట్స్ ఇచ్చారని అన్నారు. నేటి వరకు వేతనాలు పెంచలేదని, సమస్యలను పరిష్కరించని పక్షంలో డిసెంబర్ 12వ తేదీన కలెక్టరేట్ల వద్ద ఆందోళనలు నిర్వహిస్తామని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో పి.విజయలక్ష్మి, పి.మల్లేశ్వరి ఉన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకై ఐక్యమవ్వాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



విశాలాంధ్ర -భీమవరం: రాజ్యాంగ పరిరక్షణకై ప్రజలందరూ ఐక్యమవ్వా లని అందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని రాజ్యాంగ ప్రచార వేదిక రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం అన్నారు. శనివారం స్థానిక డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ స్ఫూర్తి – రాజ్యాంగ విలువలు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి వక్తలందరూ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఎల్.ఐ.సి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాజమండ్రి డివిజన్ నాయకులు ఎస్.అశోక్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్త మంతెన సీతారాం మాట్లాడుతూ సోషలిజం, లౌకికవాదం, ప్రజాస్వామ్యం వంటి అనేక అంశాలకు రాజ్యాంగం పునాదిగా ఉందని అన్నారు. దేశంలో అన్ని ప్రాంతాలు ప్రజలు అన్నింటిని దృష్టిలో పెట్టుకుని రాజ్యాంగ పరిషత్తు రాజ్యాంగాన్ని రూపొందించిందని దానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాయకత్వం వహించారని అన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.సీతారాం ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల ఐక్యతను దెబ్బతీసే విధంగా బీజేపీ మతోన్మాదాన్ని నూరిపోస్తున్నదని అన్నారు. ప్రజల సమస్యలపై కాకుండా కేవలం దేవాలయాలు ఆచార వ్యవహారాలు, మత క్రతువులు మీద పాలకులు మాట్లాడటం రాజ్యాంగానికి తూట్లు పొడవడమేనని అన్నారు. దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గంట సుందర్ కుమార్, ఎస్సీ ఎస్టీ డివిఎంసి మెంబర్ జె.సత్య సుధామ, బిఎస్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోన జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

ముడి పామాయిల్ దిగుమతి సుంకం 40 శాతం పెంచి రైతులను ఆదుకోండి : కేంద్రానికి ఎంపీ విజ్ఞప్తి

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : దేశంలోకి దిగుమతి అవుతున్న ముడి పామాయిల్ పై దిగుమతి సుంకం 40 శాతానికి పెంచి దేశీయ రైతులను ఆదుకోవాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు శనివారం ఢిల్లీలో కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శి రాజేష్ అగర్వాల్ ను కలిసిన ఎంపీ మహేష్ పామాయిల్ రైతుల కష్టాలను వివరించారు. ఇటీవల ముడి పామాయిల్ దిగుమతులపై సుంకాన్ని 10 శాతం తగ్గించటం వల్ల దేశీయంగా ధరలు తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ, దిగుమతి సుంకాన్ని పెంచాల్సిన ఆవశ్యకత ఉందని వాణిజ్య కార్యదర్శికి విజ్ఞాపన అందజేశారు. భారతదేశ పామాయిల్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ వాటా 60 శాతంగా ఉందని, ధరలు తగ్గి నష్టాల పాలవుతున్న రైతులను ఆదుకోవాలని తన లేఖలో కోరారు. ముడి పామాయిల్ పై (సీపీఓ) దిగుమతి సుంకాన్ని 10 శాతం తగ్గించటం వల్ల ధర మెట్రిక్ టన్నుకు రూ.1,29 లక్షల నుంచి రూ.1 లక్షకు తగ్గిందన్నారు. దీని కారణంగా తాజా ఆయిల్ పామ్ గెలల (ఎఫ్ఎఫ్బి) ధర టన్నుకు రూ.21 వేలు నుంచి రూ.17,800 వేలకు కు తగ్గిపోయిన పరిస్థితిని ఎంపీ ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ఆయిల్ పామ్ సాగు ఖర్చు టన్నుకు రూ.22 వేలు వరకూ ఖర్చు అవుతుండగా మార్కెట్ ధర రూ.17,800కు తగ్గిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టాలు పాలవుతున్నారని ఎంపీ పుట్టా మహేష్ ఆవేదన వ్యక్తం చేసారు. స్పందించిన వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శి రాజేష్ అగర్వాల్ ఈ విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ఆయిల్ పామ్ రైతులకు న్యాయం జరిగేట్లు చూస్తానని హామీ ఇచ్చారు.

ఆర్టీసీ కార్మికుల నిరాహారదీక్షలు విరమణ

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు ఆర్టీసీ పెట్రోల్ బంకులో జరిగిన స్కాం పై సమగ్ర దర్యాప్తు జరపాలని, ఏలూరు డిపోలో పని చేస్తున్న ఉద్యోగులపై విధించిన అక్రమ సస్పెన్షన్లను రద్దు చేయాలని కోరుతూ ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహార దీక్ష,ఆందోళన కార్యక్రమాలను విరమిస్తున్నట్లు జేఏసీ నాయకులు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఏలూరు డిపో గౌరవ అధ్యక్షులు వై శ్రీనివాస్ తెలిపారు.గత 15 రోజులుగా అక్రమ సస్పెన్షన్ ల పై ఏలూరు డిపోలో కొనసాగుతున్న ఉద్యమంపె రాష్ట్ర నాయకత్వం పిటీడీ ఎండి ద్వారకాతిరుమలతో చర్చించినట్టు తెలిపారు. ఎం.డి.సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుని స్కాంతో సంబంధం లేని వారికి న్యాయం జరిగేలా చూస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. ఈ ఉద్యమం విజయవంతం కావడానికి సహకరించిన ఏలూరు డిపో లోని అన్ని కార్మిక సంఘాలకు,ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగ సంఘాలకు, ఉద్యమానికి సహకరించిన, మద్దతు తెలిపిన ఏఐటియుసి, సిఐటియు, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, బి కే యం యు తదితర సంఘాల వారికి పే రు పేరున విప్లవ ధన్యవాదాలు వై. శ్రీనివాస్ తెలిపారు.

భూ సమస్యలపై 13న సదస్సు జయప్రదం చేయండి

బికెఎంయు జిల్లా సహాయ కార్యదర్శి బాలయేసు

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం : డిసెంబర్ 13న భూ సమస్యలపై ఏలూరులో జరుగుతున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని బికేయంయు ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి గోలిమే బాల యేసు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించాలని, కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులు అమలు చేస్తూ భూమిలేని పేదలకు ఒక్కొక్క కుటుంబానికి హెక్టారు భూమి ఇవ్వాలని కోరుతూ డిసెంబర్ 13న ఏలూరులో బి కే యం యు ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి భూ సదస్సు జరుగుతుందన్నారు. భూ సదస్సు కు సంబంధించిన చేతి పత్రాలను శనివారం జంగారెడ్డిగూడెంలో ప్రజా సంఘాల కార్యాలయం వద్ద బికేఎంయు నాయకులు ఆవిష్కరించారు. కార్య క్రమంలో బికేయంయు మండల సభ్యులు మంచెల ప్రభాకరరావు, నెట్ట స్వర్ణకుమారి, అల్లాడి అరుణ్, గోలిమే స్వప్న, అల్లాడి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ పట్టణ అధ్యక్షుడిగా భవాని ప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా రాజ్ కుమార్

విశాలాంధ్ర - పాలకొల్లు: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్.టి.యు) పాలకొల్లు డివిజన్ సమావేశం పాల కొల్లు ఎం.ఎం.కే. ఎస్.ఎం మున్సిపల్ హైస్కూల్లో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు గుత్తుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు ప్రతాపరాజు హాజరయ్యారు. ఉపాధ్యాయ సమస్యల సాధనలో ఎస్.టి.యు చేస్తున్న కృషి, పోరాటాల గురించి జిల్లా అధ్యక్షులు కూలంకషంగా వివరించారు. ఉపాధ్యాయ సమస్యల సాధనలో క్రింది స్థాయి కార్యకర్తలు సంఘం పిలుపుతో పోరాటాలకు సంసిద్ధులు కావాలని అనంతరం, పాలకొల్లు మున్సిపాలిటీ నూతన అధ్యక్షులుగా రాయపూడి భవానీ ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా దాసరి రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తక్షణమే పిఆర్సి కమిటీ వేయాలని, ఐఆర్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రోడ్డు పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి

జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - గణపవరం: రూ.50 లక్షలు అంచనా వ్యయంతో పనులు జరుగుతున్న గణపవరం, కె పెంటపాడు వయా వెస్ట్ విప్పర్రు ఆర్ అండ్ బి తారు రోడ్డు పనులను శనివారం పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడారు. క్షేత్రస్థాయిలో రోడ్డు మందాన్ని పరిశీలించారు. మంజూరైన నిధులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అసిస్టెంట్ ఇంజనీర్ డి.రవి బాబు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

అంబేద్కర్‌కు నివాళులు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని పల్లంట్ల , లక్ష్మీపురం, ఎర్నగూడెం, చిన్నాయగూడెం, దుద్దుకూరు తదితరగ్రామాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు గౌరీపట్నంలో గౌరీపట్నం గ్రామ యువజ్యోతి యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కుమార్, వెంకటేష్, కుందా వెంకటేశ్వరరావు, టేకుమూడి సోమరాజు, టేకుమూడి భీమరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
తూర్పుగోదావరి జిల్లా

నాణ్యతలో రాజీ లేకుండా రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: చేపట్టిన నిర్మాణాలలో నాణ్యతలో రాజీ పడకుండా, అభివృద్ధి పథంలో వెనకడుగు వేయని ప్రభుత్వమే కూటమి ప్రభుత్వమని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు అన్నారు. శనివారం మండలంలోని చివటంలో కొనసాగుతున్న ప్రధాన రహదారికి సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత లోపం లేకుండా చూడాలని, విద్యుత్ లైన్ లు, అక్రమ నిర్మాణాలను తొలగించే విషయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచనలిచ్చారు. స్థానిక దుకాణదారుల తో మాట్లాడి, రోడ్డు నిర్మాణ పనులలో అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు ఏఎంసి చైర్మన్ గాలింకి జిన్నాబాబు, టిడిపి మండల అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, కే సావరం సర్పంచ్ నార్ని రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : భారతరత్న , భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం రాజమండ్రి గోకవరం బస్టాండ్ వద్దనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా ఎస్సీ ఎస్టీ సంఘాలు , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. భారతదేశం లో ఉన్న అసమానతలు రూపుమాపేందుకు ఆయన భారత రాజ్యాంగాన్ని రచించారన్నారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో దళిత గిరిజన నాయకులు తాళ్లూరు బాబు రాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి, దారా ఏసురత్నం, కాశీ నవీన్ కుమార్, మొఖమాటి సత్యనారాయణ, అర్ధాల కుమార్ బాబు, ఉసురుమర్తి రామారావు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక బొమ్మూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నక్క నగేష్, మాజీ ఎంపీపీ రేలంగి సత్యనారాయణ, వేముల ఏసుబాబు, చాప రాజా తదితరులు పాల్గొన్నారు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎస్. హారిక అంబేద్కర్ కు ఘన నివాళులర్పించారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. సిపిఎం నాయకులు టి.అరుణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అహర్నిశలు శ్రమించి అంబేద్కర్ రచించారన్నారు. భారత రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందన్నారు. జిల్లా బిజెపి కార్యాలయంలో పార్టీ నేతలు ఘన నివాళి అర్పించారు.

వైద్య శిబిరంలో 80 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: కోకో లైఫ్ సామాజిక అభివృద్ధి కార్యక్రమం లో భాగంగా శనివారం తాడిపర్రులో మోండలీజ్ కంపెనీ ఆర్థిక సహకారంతో ఆఫ్రో (యాక్షన్ ఫర్ ఫుడ్ ప్రొడక్షన్) సంస్థ, గుడ్ సమరిటన్ కాన్సర్ హాస్పిటల్ ఏలూరు సౌజన్యంతో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆఫ్రో ప్రాజెక్టు మేనేజర్ పి.విజయ ప్రసాద్ మాట్లాడుతూ కోకో పండిస్తున్న గ్రామాలలో, భవిష్యత్తులో పలు సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ శిబిరంలో తాడిపర్రు, తీపర్రు, ఉండ్రాజవరం, వెలగదుర్రు, మోర్త, పాలంగి, దమ్మెన్ను తదితర గ్రామాల నుండి 80 మందికి జ్వరాలు, మోకాళ్ళ నొప్పులు, బీపీ, షుగర్, థైరాయిడ్, గుండె జబ్బులు, చర్మ వ్యాధులు , స్త్రీల సంబంధిత వ్యాధులు, కాన్సర్ స్క్రీనింగ్ వంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు, ఎ.సూరిబాబు, ఎన్. సత్యనారాయణ, ఆఫ్రో సంస్థ ఏరియా ఫీల్డ్ ట్రైనర్లు జి.దాని, కె. గంగారత్నం, బి.రవితేజ, ఎం భూకయ్య, గుడ్ సమరిటన్ హాస్పిటల్ డా.మౌనిక, పి.ఆర్.ఓ, వినీల్, సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలంలోని యర్నగూడెం ప్రభుత్వ బాలికల వసతి గృహములోని బాలికలకు అమెన్ ట్రస్ట్ వారిచే దుప్పట్లు, పరుపులను 40 మంది బాలికలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యాక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యాదవోలు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ హరి చందన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం తీసుకొని రక్తహీనత బారిన పడకుండా కాపాడుకోవాలని తెలియజేశారు. సమయానికి నిద్ర చాలా అవసరం అని నిద్ర ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం కలిగి ఉంటారన్నారు. ఎంపిహెచ్ ఈఓ టి.నాగరాజు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విద్యార్థినిలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ సంరక్షకురాలు పి.ధనలక్ష్మి అమెన్ ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ పి జి. రమ్య, ఎంపీహెచ్ఏ తులసీ కృష్ణ, ఆనంద్ ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

జేకే పుట్టినరోజు వేడుక

విశాలాంధ్ర-దేవరపల్లి:దేవరపల్లి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి జాజిమొగ్గల శ్రీనివాస్ (జే కే) పుట్టిన రోజు సందర్భంగా శనివారం దేవరపల్లి జనసేన పార్టీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌరవ అధ్యక్షులు పసుపులేటి ప్రసాద్, గ్రామ అధ్యక్షులు కంబాల సత్తిబాబు, సీనియర్ నాయకులు కొండపల్లి రమేష్, దాసరి శేషరావు, మాధవరపు వెంకటేశ్వర రావు , ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి బాలు, అడబాల మణికంఠ, తంగేళ్ల గంగాధర్, సిద్ధ తాతబ్బాయి, ఆకుల వీర్రాజు, గంటా సురేష్, పసుపులేటి కిరణ్, మాటూరి నాని, సుందర్, నిజంపూడి నాగరాజు, ఓరుగంటి పవన్ రాజు, శివ, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజ్యాంగ రూప కర్తకు ఘన నివాళులు

విశాలాంధ్ర - సీతానగరం: భారత దేశ రాజ్యాంగ రూప కర్తకు శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఎం. భారతి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భారతదేశ సామాజిక, రాజకీయ దృశ్యాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన దూరదృష్టి గల గొప్ప నాయకుడు అంబేద్కర్ అన్నారు. ఆయన జీవితం, వారి సేవలను మనం స్మరించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కె వి ఎస్ ఎస్ ఎస్ మూర్తి, ఏఓ సుబ్రమణ్యం, సీనియర్ అసిస్టెంట్ గోపాల్, జూనియర్ అసిస్టెంట్ సుమతి, కంప్యూటర్ అసిస్టెంట్లు సతీష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు

విశాలాంధ్ర-రాజమండ్రి: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక ఆనంద్‌నగర్ యువజన సంఘం, అంబేద్కర్ యువజన సంఘం , మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన తాటిపాక మధు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14వ తేదీన మధ్యప్రదేశ్లో మౌ అనే గ్రామంలో రాంజీ సెక్పాల్ బీమా భాయ్ అనే దంపతులకు 14వ సంతసంగా అంబేద్కర్ జన్మించారని తెలిపారు. 1856 డిసెంబర్ 6వ తేదీన తుది శ్వాస విడిచారని తెలిపారు.

అంబేద్కర్ కీర్తిని తగ్గించి చూపించడానికి దేశాన్ని పాలిస్తున్న అగ్రవర్ణ నాయకులు చేయాల్సిందంతా చేస్తున్నారని అన్నారు. అంబేద్కర్ ఎన్నో కష్టాలు, కన్నీళ్లు పడి భారత రాజ్యాంగ గ్రంధాన్ని రాసి భారతదేశానికి ఒక దిక్సూచిగా చూపించారని పేర్కొన్నారు. కుల, మతాల పోరాటాలు కాకుండా సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం కోసం పోరాడదాం అని, వివక్షత లేని సమ సమాజ స్థాపనకై కృషి చేద్దామని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణ సౌకర్యాలు ప్రభుత్వం కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, ఎస్సీ కార్పొరేషన్ ప్రత్యేక నిధులు కేటాయించాలని, కార్పొరేషన్ నిధులతో పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి చేయాలని, దళితవాడలో కనీసం స్మశాన వాటికి స్థలం లేని గ్రామాల్లో స్థలాలు కేటాయించాలని, ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేస్తామన్న గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల భూమిని, అర్బన్ ప్రాంతంలో రెండు సెంట్లు భూమిని మంజూరు చేసి ఐదు లక్షల రూపాయల లోన్లు తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలో రెడ్డి రమణ, అల్లం వెంకటేశ్వరరావు, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వినియోగం, రవాణాపై కఠిన చర్యలు

సీఐ సత్య కిషోర్

విశాలాంధ్ర - సీతానగరం: మాదక ద్రవ్యాలు వినియోగం రవాణా పై కఠిన చర్యలు తప్పవని కోరుకొండ సర్కిల్ సీఐ సత్య కిషోర్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ డి. రామ్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలో గంజాయి రవాణా పై సమాచారం మేరకు పురుషోత్తపట్నం కొత్త కాలనీ బస్టాండ్ సెంటర్ వద్ద డిసెంబర్ 5వ తేదీన సీతానగరం పోలీస్ వారు ఒక మహిళ నల్లటి బ్యాగు భుజానికి తగిలించుకొని ఉండి పోలీస్ వారు రావడం చూసి పారిపోతుండగా ఎస్ఐ, సిబ్బంది సహాయంతో ఆమెను అదుపులోకి తీసుకుని బ్యాగ్‌ను తనిఖీ చేయుగా గంజాయి తరలిస్తున్నట్టు తేలింది. దీనితో బ్యాగ్ తనిఖీ చేయుగా 7.23 కిలోలగంజాయి సుమారు మూడు లక్షల యాభై వేల రూపాయలు విలువ ఉంటుంది అని అన్నారు. ఈ మహిళ పై తెలంగాణ రాష్ట్రంలో గంజాయి కేసు కూడా ఉన్నదని అన్నారు. ఈమెను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. సీఐ సత్య కిషోర్ మాట్లాడుతూ ఇలాంటి చర్యలకు పాల్పడే వారి పై ఎవరినైనా కఠినంగా శిక్షించబడతారన్నారు. ఎవరికైనా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే, వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయలని కోరారు.

మొబైల్ యాప్స్ ద్వారా కార్యక్రమాలు చేపట్టండి

గోపాలపురం ప్రాజెక్ట్ సిడిపిఓ మమ్మీ

విశాలాంధ్ర - గోపాలపురం : స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన మొబైల్ యాప్స్ ను ఉపయోగించి కార్యక్రమాలు నిర్వహించాలని గోపాలపురం ఐసిడిఎస్ సిడిపిఓ డి.మమ్మీ తెలిపారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరములో గోపాలపురం ప్రాజెక్టు పరిధిలోని నల్లజర్ల మండలానికి చెందిన అంగన్‌వాడీ టీచర్లకు ఒకరోజు మొబైల్ యాప్స్ వినియోగంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మమ్మీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పోషన్ ట్రాకర్, బాల సంజీవిని యాప్ ల ద్వారా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గర్భవతులు బాలింతలకు అందించే పౌష్టికాహార వివరాలను ఆ యాప్స్ ద్వారా పొందుపరచాలన్నారు. పోషన్ వాటికలు నిర్వహణ చేపట్టి పిల్లల మెరుగైన ఆరోగ్యం కొరకు సేంద్రియ ఎరువుల ద్వారా ఆకుకూరలు కూరగాయలు పెంచి వాటి ద్వారా పౌష్టికాహారం పిల్లలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఎస్. కృష్ణవేణి, టి.వెంకటలక్ష్మి, ఎం. హారతి, నల్లజర్ల మండల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి

విశాలాంధ్ర - తాళ్లపూడి: తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామం సచివాలయంలో సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబు ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ అధ్యక్షతన నవ భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను స్మరించుకుంటూ వారి చిత్రపటానికి పూలమాల లతో ఘనమైన నివాళులు అర్పించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో సర్పంచ్ తో పాటుగా సెక్రటరీ శ్రీనివాస్, విఆర్ఓ ప్రవీణ్, సచివాలయం సిబ్బంది మరియు గ్రామ పారిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు. పైడిమెట్ట ప్రాథమిక పాఠశాల పైడిమెట్టలో శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు అంబేద్కర్ కు ఘన నివాళి అర్పించారు. ప్రధాన ఉపాధ్యాయుడు దున్నా దుర్గారావు అంబెద్కర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయుడు ధర్మాన రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

బాబ్రీ మసీదు సంఘటన మూర్ఖత్వానికి పరాకాష్ట

- బిజెపి, ఆర్ఎస్ఎస్‌లపై ఉండవల్లి ఫైర్

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ :రాజమండ్రి మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్ కుమార్ బిజెపి, ఆర్ ఎస్ ఎస్ ల పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టి రాజకీయ లాభాల కోసం పని చేస్తున్నారని విమర్శించారు. ప్రత్యేక హోదా , విభజన హామీల పై కేంద్రం వైఖరిని ప్రశ్నిస్తూ ప్రజలను మభ్య పెడుతున్నారని అన్నారు. ఏ పార్టీ అధర్మానికి పోయినా వారికి తమ మద్దతు ఉండదని హెచ్చరించారు. రాజకీయాల్లో నైతిక విలువలను పాటించాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. డిసెంబర్ 6న బాబ్రీ మసీదు సంఘటన మూర్ఖత్వానికి పరాకాష్ట అని, నమ్మకద్రోహానికి మారుపేరైన అత్యంత విషాద సంఘటన అన్నారు. దేశంలో ఉన్న వారంతా ఏ మతానికి చెందినవారైనా వారంతా మన అన్నదమ్ములేనని, కానీ నేడు బిజెపి మతాలను రెచ్చగొడుతూ, తన పబ్బం గడుపుకుంటున్నదన్నారు. చంద్రబాబునాయుడు, మోదీల సంబంధాల గురించి మాట్లాడుతూ, ఆ రెండు పార్టీలకు ఒకదానికొకటి పడవని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే , జగన్‌ను ఓడించాలన్న ఉద్దేశ్యంతోనే ఆరెండు పార్టీలు కలిశాయన్నారు.

జీవకారుణ్య సంఘం ఆస్తులు పరిరక్షించాలి

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ :ప్రతిష్ఠాత్మక గౌతమీ జీవకారుణ్య సంఘం ఆస్తులు పరిరక్షించడంతోపాటు దాత ఆశయాలు, మూల సిద్ధాంతాలైన వృద్ధులకు, అనాధ బాలలకు నీడ, భోజనాలు కల్పించాలని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) కోరారు. వర్రే శ్రీనివాస్ చైర్మన్గా నియమించిన గౌతమి జీవకారుణ్య సంఘం పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం శనివారం లాలా చెరువు లోని వృద్ధుల ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ వారికి సమన్యాయం పాటిస్తూ పాలకమండలి నియమించినట్లు చెప్పారు. గత వైసీపీ పాలనలో జీవకారుణ్య సంఘంలో జరిగిన తప్పులు సరిచేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. దీని అభివృద్ధికి ప్రభుత్వం రూ. 2 కోట్లు మంజూరు చేస్తుందని ఆయన తెలిపారు చైర్మన్ వర్రే శ్రీనివాసరావు మాట్లాడుతూ సంస్థ పురోభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, కూటమి నాయకులు నక్కా చిట్టిబాబు, మరుకుర్తి రవి యాదవ్, వై. శ్రీను, క్రెడాయ్ చైర్మన్ బుడ్డిగ శ్రీనివాస్, సంఘం డైరక్టర్లు జోగి నాయుడు, కందికొండ అనంత్, కె.అనూరాధ, శ్రీదేవి, శ్రీలత, పి. సత్యనారాయణ, భాగ్యలక్ష్మి, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

సమానత్వం సాధనకు మార్గదర్శిగా అంబేద్కర్

విశాలాంధ్ర - రాజానగరం : స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం సాధనకు మార్గదర్శిగా భారత దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామ కృష్ణ అన్నారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకొని మండలంలోని సూర్యారావు పేట గ్రామంలోనీ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి దిశానిర్దేశం చేసిన మహాను భావుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన,తెలుగుదేశం,బీజేపీ నాయకులు, కార్యకర్తలు,అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

పట్టు వదలని విక్రమార్కుడు.. ఎమ్మెల్యే ముప్పిడి

విశాలాంధ్ర-కొవ్వూరు : ఆయన పేరు ముప్పిడి వెంకటేశ్వర రావు.. కొవ్వూరు నియోజకవర్గానికి కొత్త అయినా, పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రక్కన వున్న గోపాలపురం నియోజకవర్గం నుంచి వచ్చి పోటీ చేసినా ఆయనలోని పట్టుదల, ఆత్మవిశ్వాసం ఎక్కడా ఇసుమంతైనా చెక్కు చెదరలేదు. కొవ్వూరు నియోజకవర్గంలోని టిడిపి నాయకులను కలుపుకుని అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలు పొందారు. ఒకసారి గోపాల పురం నియో జక వర్గం నుంచి ఎమ్మె ల్యేగా గెలు పొందిన అను భవాన్ని రంగ రించు కుని నియో జకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారు. చదువులో ప్రతిభ కనబరిచి న్యాయ వాదిగా పట్టా పొందారు. దీంతో ఆయనకు చట్టాలపై ఎంతో అవగాహన ఉంది. వివరాలకు వెళితే.. కొవ్వూరు నియోజకవర్గం నుంచి ముప్పిడి వెంకటేశ్వరరావు టిడిపి తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో నిలిచి అప్పటి హోం మంత్రి తానేటి వనితపై ఘనవిజయం సాధించారు. అక్కడ నుంచి ఇప్పటివరకు నియోజకవర్గంలో పేరుకుపోయిన ఎన్నో సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూనే ఉన్నారు. చాలా సమస్యలు పరిష్కారం అయ్యాయి కూడా. వందలాదికోట్లను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించి నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించారు. వచ్చే ఏడాది ఏడాది జూలై నెలలో జరగనున్న గోదావరి పుష్కరాలకు తనదైన శైలిలో ప్రణాళికను రూపొందించుకొని ముఖ్యమంత్రి చంద్రబాబుకు నివేదను అందజేశారు.



వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి వస్తే.. ఆయన స్పందనే వేరు..

ప్రతివారం శుక్రవారం రోజున క్రమం తప్పకుండా గ్రీవెన్స్ నిర్వహించడమే కాక సంబంధిత అధికారులను వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు ఇస్తూ వస్తున్నారు. ఇక సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయానికొస్తే వచ్చిన ప్రజల నుంచి వచ్చిన అప్లికేషన్లను తాను స్వయంగా రాష్ట్ర సచివాలయానికి అందజేసి లబ్ధిదారులకు ఆ చెక్కులను అందజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు, టిడిపి నాయకులు, అధికారులు అందిస్తున్న సహాయం మర్చిపోలేనిదని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

ప్రకటన

నా క్లయింట్లు తూర్పు గోదావరి జిల్లా, గోకవరం గ్రామ కాపురస్తులు **లేటు దోసపాటి వెంకట రమణ గారి కుమారులు 1. దోసపాటి చక్రదర్ 2.దోసపాటి సుబ్బారావు, దోసపాటి వెంకట రమణ గారి కుమార్తెలు 3. నల్లా కనక దుర్గ 4. కొండమూరి సత్యవతి గార్ల** సంజాయిషీ మేరకు నేను తెలియజేయునది..

లేటు దోసపాటి వెంకట రమణ గారికి చెందిన గోకవరం గ్రామములో గల సర్వే నెం.184-ఎలో గల భూమి య.1-20 సెంట్లుకు మా క్లయింట్లు ఉమ్మడి హక్కుదారులై ఉన్నారు. మరియు సదరు భూమికి సిమెంట్ స్తంభములతో, వైర్లతో ఫెన్సింగ్ వేసి ఉన్నారు. మా క్లయింట్లకు చెందిన సదరు భూమిని ఎవరయినా అక్రమించిన, అన్యాక్రాంతము చేసిన, పాడుచేసిన సదరు వ్యక్తులపై నా క్లయింట్లు తీసుకొను చట్టపరమైన మరియు న్యాయ పరమైన చర్యలకు బాధ్యులు కాగలరు అని ఈ ప్రకటన ద్వారా తెలుపుచున్నాను.

సదరు భూమికి హద్దులు : దాక్యుమెంట్ నెం. 627/2008లో గల భూమికి హద్దులు : తూర్పు : అరిసేపు రాంబాబు, అరిసేపు ధర్మ రాజు, దోసపాటి సుబ్బారావు భూమి, **పడమర:** అమర్తి వీరబాబు గారి కుటుంబ సభ్యుల భూమి, **ఉత్తరము :** సాయి ప్రియాంకా లే ఔట్ కాలనీ, **దక్షిణము :** ఆర్ఆర్ కాలనీ.

గాజింగం రామలింగేశ్వర రావు
న్యాయవాది, గోకవరం,
సెల్ నెం.9393938565

ఒరిజినల్ లింక్ దాక్యుమెంట్ పోయినది

రాపర్తి వీర వెంకట సత్యలక్ష్మి శివ పార్వతి, **W/o.** శ్రీనివాస రావు అను నేను తూర్పుగోదావరి జిల్లా, కడియం మండలం, వేమగిరి గ్రామానికి చెందిన వారము. **డిసెంబర్ రెండవ తేదీ ఉదయం 10 గంటల సమయంలో** వేమగిరి నుండి కడియం ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు ఒరిజినల్ లింక్ **దాక్యుమెంట్ 4411/2022, తేదీ: 01-06-2022** మార్గమధ్యంలో పడిపోయినది. కావున ఎవరికైనా దొరికినయెడల మాకు అందజేయవలసినదిగా కోరుతున్నాము.

రాపర్తి వీర వెంకట సత్యలక్ష్మి శివపార్వతి,
W/o. శ్రీనివాసరావు,
ఇంటి నెంబర్ 5-201, దేవి జనార్దన్ నగర్,
వేమగిరి,కడియం మండలం,
తూర్పుగోదావరి జిల్లా. సెల్ :9912978945.

హోంగార్డుల సేవలు వెలకట్టలేనివి

జిల్లా ఎస్.పి నరసింహ కిశోర్

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం శనివారం జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా పోలీసు కార్యాలయంలో హోమ్ గార్డ్స్ "రైజింగ్ డే" పరేడ్ నకు జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పరేడ్ గ్రౌండ్‌కి విచ్చేసిన జిల్లా ఎస్పీ కి మహిళా హోంగార్డ్స్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. పరేడ్ కమాండర్‌గా ఆర్.ఐ (హోం గార్డ్స్) పి.వి అప్పారావు పరేడ్ నిర్వహించి, జిల్లా ఎస్పీకి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు సేవా దృక్పథంతో హోం గార్డులు విధులు నిర్వహిస్తు న్నారని, పోలీస్ శాఖలో హోంగార్డుల సేవలు కీలకమని, పోలీస్ శాఖకు వారు చేస్తున్న సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. . ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పనిచేసి పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు శాఖ విధులలో ఉత్తమ పనితీరు కనబరిచిన బి ఎస్ ఎస్ ఉపేంద్ర పవన్, పి. వెంకటరమణ, వి.జి చౌదరి, జి.ఎస్.ఎస్ ప్రకాష్, జి. ప్రవీణ్ కుమార్, సిహెచ్. వి సుబ్రహ్మణ్య లకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు మెమెంటోలు అందించారు. అనంతరం జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన ఇద్దరు హోంగార్డులకు, జిల్లా యూనిట్ హోంగార్డ్స్ ఒక్కరోజు జీతాన్ని చెక్కుల రూపంలో జిల్లా ఎస్పీ చేతుల మీదగా అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్.బి.ఎం మురళీకృష్ణ, అడిషనల్ ఎస్పీ(లా అండ్ ఆర్డర్) ఏవి సుబ్బరాజు, అడిషనల్ ఎస్పీ (ఏఆర్) చెంచిరెడ్డి , జోనల్ డిఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు , సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గుత్తుల మురళీధర్

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ :వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గుత్తుల మురళీధర్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీచేసింది. సుదీర్ఘకాలంగా వైసీపీలో కొనసాగుతున్న గుత్తుల మురళీధర్ 2014-2019ల మధ్య రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ వైసీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా వ్యవహరించారు. 50వ డివిజన్‌కు ఇన్ చార్జిగా అనేక ఏళ్లుగా బాధ్యతలు నిర్వహిస్తుండగా ప్రస్తుతం నగర వైసీపీ ఉపాధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

గుత్తుల మురళీధర్ ను రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల రాజమహేంద్రవరం నగరంలో ఆయన అనుయాయులు, పార్టీ కేడర్ పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. తన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం తనకు అప్పగించిన బాధ్యతలను తూ.చ. తప్పకుండా నెరవేరుస్తానన్నారు. ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డితో పాటు పలువురికి కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా పెరవలి దేవస్థాన ధర్మకర్తల ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర - పెరవలి : పెరవలి గ్రామంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ కేశవస్వామి మరియు శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయాల చైర్మన్ లు మరియు ధర్మకర్తలు గ్రామ పెద్దలు, దేవాలయ అధికారులు సమక్షంలో ప్రమాణస్వీకారం చేసారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత దేవస్థానం కమిటీలు ఇటీవల నియమించిన సంగతి విధితమే. అందులో భాగంగా కేశవ స్వామి ఆలయం కు బట్న రవిబాబు ను, విశ్వేశ్వర స్వామి ఆలయంకు తాతోలు సత్యనారాయణ ను చైర్మన్ లుగా నిర్మించారు. కొందరిని దేవస్థాన బోర్డు సభ్యులగా నియమించింది. శనివారం పెరవలి గ్రామంలో కేశవస్వామి ఆలయంలో వీరితో దేవస్థానం ఈవో పి. మహేష్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు అతికాల శ్రీను, జనసేన మండల అధ్యక్షులు పిప్పర రవి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అయిన్‌స్టిన్ వరల్డ్ రికార్డ్స్‌లో గుర్తింపు సాధించిన సెయింట్ యుజిన్ స్కూల్



విశాలాంధ్ర - తాళ్లపూడి: మండల కేంద్రమైన తాళ్లపూడిలోని సెయింట్ యూజిన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యా ర్థులు కనబరిచిన ప్రతిభ తో ఆ స్కూల్ అయిన్‌స్టిన్ వరల్డ్ రికార్డ్స్ కు నమోదైంది. స్కూల్ లోని 300 మంది విద్యార్థులు 100 నిముషాల్లో 300 ఆవిష్కరణ లు చేసి ప్రతిభ కనబరిచారు. వరల్డ్ రికార్డు కోసం ఇన్నోవేషన్ మారథాన్ కార్యక్రమాన్ని స్కూల్ లోని 300 మంది విద్యార్థులు 100 నిమిషాల్లో 300 ఆవిష్కరణలను పూర్తి చేసేరు. ఇన్నోవేషన్ మారథాన్‌లో పాల్గొని, ఈ ఆవిష్కరణలను ప్రదర్శించడం ద్వారా, ఈ రికార్డ్‌ను సంస్థ అధికారికంగా నమోదు చేసింది. ఆయిన్‌స్టిన్ వరల్డ్ రికార్డ్స్ కి చెందిన హెూన్ అంబా, ఎస్. కార్తిక్ కుమార్, డా. జే. మోనికా రోష్నీ లు పర్యవేక్షణ చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు చేతులు మీదుగా సర్టిఫికెట్ లను అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కిషోర్, ప్రిన్సిపాల్ జాన్ బ్రిట్టో, ఆరోన్, జయంత్, జోస్మిన్ జాయ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మండల నూతన కార్యవర్గం



విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షు నిగా దేవరపల్లి గ్రామానికి చెందిన తంగేళ్ల మునీశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా దేవరపల్లి గ్రామానికి చెందిన ఉప్పులూరి రామారావు నియమితులయ్యారు. ఈ మేరకు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్ రాజు ఆయన క్యాంపు కార్యాలయంలో ప్రకటన విడుదల చేశారు. మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎర్రం శెట్టి ముత్యాలరావు (త్యాజం పూడి),బాదంపూడి ఇందిర(ఎర్నగూడెం), మండల కార్య నిర్వాహక కార్యదర్శులుగా ఎర్రగుల్ల వెంకటేశ్వరరావు (లక్ష్మీపురం), బొల్లం దుర్గారావు (పల్లంట్ల), అంకెమ్ పెద్దకాపు (యాదవోలు)మండల కార్యదర్శిగా ముప్పెన సుధీర్ కుమార్(గౌరీపట్నం)పల్లపాటి రామారావు (చిన్నాయగూడెం) కోశాధికారిగా కాకర్ల సత్య రామకృష్ణ దుద్దుకూరు) నియమితులయ్యారు. ఇప్పటివరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా కొనసాగిన ఆంద్రు అనిల్‌ను డిసిసిబి డైరెక్టర్ గా నామినేట్ చేసినట్లు నల్లజర్ల లోని పార్టీ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.

వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే నానాజీ సానుకూల స్పందన

విశాలాంధ్ర - కరప : కరప సహపురం డ్రైన్ నిర్మాణానికి కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ సానుకూలంగా స్పందించారని ఆత్మ చైర్మన్ గొల్ల పల్లి చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం రైతులతో కలిసి ఆత్మ చైర్మన్ పరిశీలించడం జరిగింది. సుమారు 100 ఎకరాలకు పైగా ఆయకట్టు ఉందని పంటలు తెచ్చుకోవాలంటే డ్రైన్ దాటుకుని తీసుకు తెచ్చుకోవడం చాలా కష్టం అవుతుంది రైతులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంతెన నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించే విధంగా కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

విశాలాంధ్ర గోదావరి
కాకినాడ జిల్లా

రీసర్వేతో భూమి కోల్పోయిన రైతులకోసం సీపీఐ పోరాటం

విశాలాంధ్ర - పిఠాపురం : కాకినాడ జిల్లా పిఠాపురం రైతులను సదస్సులో సమావేశంలో పొగిడి రైతులకు అందవలసినవి చెందవలసిన విషయంలో పక్కా మోసం చేస్తున్నారని కొంతమంది రైతులకు అన్నివిధాలా హక్కుపొందిన డాక్యుమెంట్లు భూములను రీ సర్వే పేరుతో భూస్వాములకు దోచుపెడుతున్నారని శనివారం సీపీఐ నాయకులు ఈనెల 10వ తేదీన జరగబోయే మహాధర్నా జయప్రదంచేయలని పిలుపునిస్తు మీడియాతో మాట్లాడారు. ఖరీఫ్ సీజన్లో నీరు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైయిందని తరువాత కాలంలో ఎరువులు కొరత వలన నవంబర్ నెలనాటికి పూర్తి కావలసిన సార్వాపంట డిసెంబర్ నెకుకూడా పంటచేతికిరాలేదన్నారు మొంథాతుఫాన్ ప్రవావం లేతపంటమీదపడి పంట దిగుబడి రాలేదని ఎకరానికి 40బస్తాలు అయ్యే ది20బస్తాలే అయ్యాయని ఎకరానికి 20వేలురూపాయలు నష్టంపోయారని అవేదనవక్తంచేసారు . రీ సర్వే పేరుతో చిన్నా చితకా రైతులుభూములు రెవెన్యూ కనుసైగలో నిలువుదోపిడి జరుగుతుందని ఇలాంటి సమస్యలు అన్నిటిమీద ఈనెల 10తేదిన పిఠాపురంలో రైతులను కలుపుకుని మహాధర్నా ఏర్పాటు చేసినట్లుగా మీడియాకి వివరించారు.

నేడు సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : యు కొత్తపల్లి మండలం సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మీ రెడ్డి శనివారం తెలిపారు. ఉదయం 10:30కు సర్వసభ్య సమావేశం ప్రారంభమవుతుందని ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు తప్పకుండా హాజరుకావాలని ఆయన తెలిపారు. బడ్జెట్ సమావేశానికి హాజరయ్యే అధికారులు సరైన నివేదికలతో రావాలని కోరారు. సమావేశానికి హాజరుకాని అధికారులు ఉంటే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

రోడ్లపై తిరిగే పశువుల తరలింపునకు చర్యలు
- రెండో రోజు కొనసాగింపు

విశాలాంధ్ర - కాకినాడ : నగరంలో రోడ్డుపై సంచరిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న పశువులను జంతు ఆశ్రయాలకు తరలించే చర్యలను మున్సిపల్ అధికారులు రెండో రోజు కూడా కొనసాగించారు. శనివారం సినిమా రోడ్ పరిసరాల్లో రోడ్డుపై వదిలిపెట్టిన పశువులను మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది గుర్తించి ఎస్‌పిసిఏకు తరలించారు. తరలింపు కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్‌వివి సత్యనారాయణ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నగరంలో రోడ్డుపై పశువులు కనిపించినపుడు వెంటనే చర్యలు తీసుకుని ఎస్‌పిసిఏకి తరలించాలి. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబడదు" అని సిబ్బందికి సూచించారు. పశువులు రోడ్లపై తిరుగడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని, ప్రజలకు ప్రమాదాల అవకాశాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్టు అధికారులు తెలిపారు. కమిషనర్‌తో పాటు అదనపు కమిషనర్ కెటి సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు సుదర్శన్, సత్తిబాబు, దుర్గారావు, ధర్మాజీ పాల్గొన్నారు.

దళిత విద్యార్థులపై కుల వివక్షత తగదు
మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : యు కొత్తపల్లి మండలం యండపల్లి జెడ్పీ హైస్కూల్లో దళిత విద్యా ర్థుల పట్ల కుల వివక్ష, విద్యార్థులను కించపరిచేలా ఉపాధ్యాయులు మాట్లాడటాన్ని మానవ హక్కుల వేదిక ఖండిస్తోంది. శనివారం సదరు సంఘటనల పై మానవ హక్కుల వేదిక నిజ నిర్ధారణ చేసింది. స్కూల్ ఉపాధ్యాయులతో పాటు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి విషయ సేకరణ చేసింది. ప్రధానోపాధ్యాయుడు సురేష్ భూషణ్ విద్యార్థులను కించ పరిచేలా మాట్లాడడం, అసభ్య పదజాలంతో దూషించడం, వారి తల్లిదండ్రుల వృత్తులను అవహేళన చేయడం చేసే వారని, ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు శ్రీనుబాబు విద్యార్థులను కులం పేరుతో దూషించే వారని మా నిజ నిర్ధారణలో తేలింది. విద్యార్థుల పట్ల వివక్ష తగదని, పిల్లలని తీర్చి దిద్దాల్సిన పాఠశాలల్లో వివక్షతలు పెంచి పోషించడం తగదని వేదిక బృందం అభిప్రాయపడింది. ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అయిన జిల్లా కలెక్టర్ సదరు ఉపాధ్యాయులను డిప్యుటేషన్‌పై వేరే పాఠశాలలకు పంపించడం ఈ ఘటనపై చట్టబద్ధ చర్యలు తీసు కోకుండా, ప్రక్కదారి పట్టించేదిగా కనిపిస్తోంది. ఈ సంఘటనపై రాజకీయ ప్రలోభాలకు లొంగకుండా, అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి తగు చర్యలు తీసుకో వా లని, కుల వివక్ష చూపిన శ్రీనుబాబుపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని మానవ హక్కుల వేదిక డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యకులు మొహమ్మద్ ఇక్బాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి పవన్, పి సూర్య పాల్గొన్నారు.

నూతన జేసీగా అపూర్వ భరత్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా అపూర్వ భరత్ శనివారం కాకినాడ కలెక్టరేట్‌లో బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు, కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ రావు ఇతర అధికారులు ఆయనకు సాధర స్వాగతం పలికారు. వేద పండితులు ఆశీర్వచనాల అనంతరం కాకినాడ జిల్లా నూతన జేసీగా అపూర్వ భరత్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ దేవులా నాయక్, డీఎస్వో సత్యనారాయణ రాజు, కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి రత్నమణి, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సెక్రటరీ, కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల అధిపతులు ఆయనకు పుష్పగుచ్ఛ ములు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. చింతూరు ఐటీడీఏ పీవో పని చేస్తున్న ఆయనను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాకినాడ జాయింట్ కలెక్టర్‌గా నియమించింది.

గౌరీ శంకరుల మహోత్సవాలకు ముంళీ రాజు విరాళం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : సృష్టికి మూల పురుషులు గౌరీ శంకరుల కథను మానవ జీవితానికి అన్వయించుకోవాలని ప్రతిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణంరాజు అన్నారు. ఏలేశ్వరంలో శనివారం ప్రారంభించిన గౌరీ శంకరుల మహోత్సవాల్లో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మురళి రాజు పాల్గొని స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయ కమిటీకి ఎంఎంఆర్ ట్రస్ట్ నుండి రూ.15 వేలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గౌరీ శంకర్ ఆలయ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సేవలు యావత్ దేశానికి స్ఫూర్తి
కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ : యావత్ భారతదేశానికి బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన దృఢమైన రాజ్యంగం, ఆయన దేశానికి చేసిన సేవలు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. శనివారం డా బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ ఇంద్రపాలెం సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ నగర పాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జె సత్యవతి, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ శోభారాణి, సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి నాగార్జున, దళిత, బహుజన, ప్రజాసంఘాలు నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ విశ్రాంతి డీఎంఈ వీసీ డాక్టర్ బాబ్జి ఏర్పాటు చేసిన జై భీమ్ ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో కీబోర్డ్ ప్లేయర్ సుందరపల్లి ఫణి కుమార్, యడ్ల కుటుంబరావు, పి వీరబాబు, ప్రసాదరావు, బృందం అంబేద్కర్ జీవిత విశేషాలతో కూడిన గీతాలాపన ఆలరించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారతదేశానికి ఉత్కృష్టమైన రాజ్యాంగాన్ని అందించిన ఘనత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు దక్కుతుందన్నారు. ఆయన చదువుకోవడానికి ఏమాత్రం అవకాశం లేని పరిస్థితుల నుంచి అత్యున్నత స్థాయికి చేరుకో వడం మనందరికీ గర్వకారణం అన్నారు. స్వాతంత్ర అనంతరం దేశానికి మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా దేశానికి విశేషమైన సేవలు అందిం చారని ఆయన కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల ఉన్నతికి అహర్నిశలు పాటుపడిన అంబేద్కర్ జీవిత విధానం, అందించిన సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని, ఆయన అడుగు జాడల్లో నడిచేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ ఎస్ఈ వెంకట రావు, దళిత, బహుజన, ప్రజాసంఘాలు నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడలో ఎస్ అచ్యుతాపురంలో 47, 48 వార్డులలో జై భీమ్ యువజన సంఘం, అంబేద్కర్ యువజన సంఘంల ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల ఆవిష్కరణలు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ కీర్తిని తగ్గించి చూపించడానికి దేశాన్ని పాలిస్తున్న అగ్రవర్ణ నాయకులు చేయాల్సిందంతా చేస్తున్నారని, అంబేద్కర్ ఎన్నో కష్టాలు, కన్నీళ్లు పడి భారత రాజ్యాంగ గ్రంధాన్ని రాసి భారతదేశానికి ఒక దిక్సూచిగా చూపించారని, అంబేద్కర్ అంటే సాంఘిక సంక్షేమ హాస్టల్, స్కాలర్షిప్ల ఎన్నెన్నో పథకాలకు సృష్టికర్త ఆయనే అని, ఆయన ఆశయ సాధనకే కృషి చేయాలని, అంబేద్కర్ ఆలోచన విధానమే ఈ దేశానికి శరణ్యం మార్గమని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, దేశాన్ని రక్షించుకోవాలని, భారతదేశంలో 10 శాతం ఉన్న అగ్రవర్ణ స్వార్థ ప్రయోజనాల కోసం దేశ సామాజిక రాజకీయ ఆర్థిక సంస్కృతిక పరిస్థితులన్నీ తమ గుప్పెట్లో పెట్టుకుంటున్నారని, అందుకే జనగణలో కుల గణన ప్రభుత్వం త్వరగా చేపట్టాలన్నారు. పంచాయతీ, కార్పొరేషన్ ఎన్నికల్లో లోపు మా వాటా తేల్చాలని, రిజర్వేషన్ స్థానాలు అవకాశాలు కల్పించాలని ఆయన అన్నారు. కుల, మతాల పోరాటాలు కాకుండా సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం కోసం పోరాడదాం అని, వివక్షత లేని సమ సమాజ స్థాపనకై కృషి చేద్దామని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణ సౌకర్యాలు ప్రభుత్వం కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ లక్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, ఎస్సీ కార్పొరేషన్ ప్రత్యేక నిధులు కేటాయించాలని కార్పొరేషన్ నిధులతో పట్నాలు, గ్రామాలు అభివృద్ధి చేయాలని, దళితవాడలో కనీసం స్మశాన వాటికి స్థలం లేని గ్రామాల్లో స్థలాలు కేటాయించాలని, ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేస్తామన్న గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల, అర్బన్ ప్రాంతంలో రెండు సెంట్లు భూమిని మంజూరు చేసి ఐదు లక్షల రూపాయల లోన్లు తక్షణమే మంజూరు చేయాలని ఆయన అన్నారు. జరగబోయే పంచాయతీ, కార్పొరేషన్ ఎన్నికల్లో అంబేద్కర్ వారసులు నెగ్గెందుకు ఇప్పటినుంచి సన్నదిద్దాం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కోణాల కృష్ణ, లాయర్ ముఖేష్, జై భీమ్ యువజన సంఘ సభ్యులు టీ అన్నవరం, చిన్ని, శ్రీను, కృష్ణ, బెన్ను, కప్పల రాజు, రాచపల్లి ప్రసాద్, నాగు, దుర్గా, టి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బంగారం, వెండి, డైమండ్స్ వర్తక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ బంగారం వెండి డైమండ్స్ వర్తక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక ప్రశాంత వాతవరణంలో నిర్వ హించినట్లు ఎన్నికల ఆఫీసర్ వాకచర్ల సూర్యం, గమిని సత్యం తెలియజేసారు. కాకినాడ తిలకవీధిలోగల బంగారం వెండీ డైమండ్స్ వర్తక సంఘం సర్వ సభ్య సమావేశంలో జరిగింది. ప్రతి రెండ సంవత్సరాలకు జరిగే నూతన కార్యవర్గం ఎన్నికలను నిర్వహించారు. 2009లో ఎన్నికలు జరిగినాయి ఆ ఎన్నికల్లో 137 సభ్యులు ఉండగా వారిలో 129 మంది వారి ఓటు హక్కును వినిగించుకున్నారు. దాంట్లో అనిశెట్టి రామకృష్ణ బలపరిచిన అభ్యర్థికి 110 ఓట్లు పోలవ్వగా ప్రత్యర్థికి 19 ఓట్లు పోలయ్యాయి. ఆ తర్వాత నుండి నేటి వరకు కార్యవర్గం అంత ఏకగ్రీ వంగా ఎన్నికవుతూ వస్తుంది. ఈసారి ఉపాధ్యక్ష పదవికి బహుదూర్ మాణిక్యాలరావు పోటీ పడడంతో ఎన్నికలు అనువాదం అయ్యాయి. ఎన్నికల ఆఫీసర్స్‌గా సీనియర్ సభ్యులు వాకచర్ల సూర్యం, గమిని సత్యంలు వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో ప్రెసిడెంట్గా అనిశెట్టి రామకృష్ణ, సెక్రటరీగా శ్రీనివాస్, ట్రెజరర్‌గా జానీ, జాయింట్ సెక్రటరీగా ఆవుపాటి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, వైస్ ప్రెసిడెంట్ పోస్టుకు బహూదూర్, మాణిఖ్యాలరావులు పోటీ పడగా బహూదూరాకు 80 ఓట్లు రాగా, మాణిఖ్యాలరావుకు 16 ఓట్లు పోలు అవడంతో ఎన్నికల అధికారి బహూదూరాను ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎన్నికల పక్రియ పూర్తి అయిన అనంతనం నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి వాకచర్ల సూర్యం ప్రకటించారు. ప్రెసిడెంట్‌గా అనిశెట్టి రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్‌గా బహూదూర్జా, సెక్రటరీగా శ్రీనివాస్, ట్రెజరర్‌గా జానీ, జాయింట్ సెక్రటరీ సత్యనారాయణ ఎన్నికైనట్లు ప్రకటించారు. వర్తక సంఘ భవన కమిటీ ప్రెసిడెంట్గా పుల వర్తి సీతారా మమూర్తి, ఉపాధ్యక్షులు బ్రహ్మానందం, సెక్రటరీ మట్టపల్లి సురేష్, జాయింట్ సెక్రటరీ రాంబాబు, ట్రెజరర్ బవిరిశెట్టి విశ్వనాధం ఎన్నికైనట్లు ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన అనిశెట్టి రామకృష్ణ ను కార్యవర్గ సభ్యులను జనసేన నాయకుడు దుగ్గన బాజ్జీ భారీ గజమాల పూల కిరిటం వేసి ఘనంగా సత్కరించారు. వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు పట్నాల రామును నూతన కార్యవర్గం శాలువా కప్పి పూల మాల వేసి సత్కరించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని బంగారు వెండి డైమండ్స్ వర్తక సంఘం నాయకులు సాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా అనిశెట్టి రామ కృష్ణ మాట్లాడుతూ తమ పై నమ్మకంతో 9వ సారిఏకగ్రీవంగా ప్రెసిడెంట్గా ఎన్నికున్నందుకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బంగారం, వెండి, డైమండ్స్ వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

విశాలాంధ్ర - కాకినాడ : సమాజంలో అన్ని వర్గాలకు సమానత్వం కల్పించేందుకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారని నగర పాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్ వివి సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం ఆయన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో అదనపు కమిషనర్ కెటి సుధాకర్‌తో కలిసి ఆయన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వారి జీవితాలలో వెలిగి నింపిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఈ పుడమి ఉన్నంతవరకు ప్రజల గుండెల్లో చిర స్మనీయునిగా ఉంటారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్‌గా భారత దేశ రాజ్యాంగాన్ని రచనలో బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్ కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్క పౌరుడు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేనేజర్ సీతారాం, రెవిన్ సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది హెల్త్ సిబ్బంది కార్ల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గౌరవ వేతనం ఇస్తేనే సమావేశానికి వస్తాం
ఎంపీటీసీల అల్టిమేటం

విశాలాంధ్ర - కరప : మండల పరిషత్ సమావేశంలో ఎంపీటీసీలు అధికారులకు అల్టిమేటం జారీ చేశారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తమకు గౌరవ వేతనం ఇవ్వకపోవడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తదుపరి సమావేశంలోగా గౌరవ వేతనాలను విడుదల చేయకపోతే హాజరయ్యే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు. కరప మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపీపీ పెంకె శ్రీలక్ష్మీ అధ్యక్షన శనివారం జరిగింది. ఈ సమావే శానికి ఎమ్మెల్యే పంతం నానాజీ హాజరు కాలేదు. ఎంపీడీవో జె శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ శాఖల పని తీరుపైన మండల అభివృద్ధిపై సమీక్షను నిర్వహించారు. ఎమ్మెల్యే నానాజీ లేకపోవడంతో అధికారులు సమావేశం సాదాసీదాగా నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి సక్రమంగా రోగులకు వైద్యం అందక ప్రైవేటు ఆర్ఎంపీ డాక్టర్లను ఆశ్రయించటం జరుగుతుందని యాప్‌ల పేరుతో ఆయా సెంటర్లకే హెల్త్ సిబ్బంది పరిమితం అవుతున్నారని పేర్కొన్నారు. సబ్ సెంటర్లో మందులు ఉండడం లేదని, క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలకు సరైన అవగాహన లేక ఇబ్బందులు పడుతున్నారని, కొంగోడు సర్పంచ్ అప్పలస్వామి, పాతర్లగడ్డ సర్పంచ్ ఏసుబాబు తెలిపారు. ఎస్సీ అసైన్డ్ భూములకు సంబంధించి పంట నమోదు చేయకపోవడంతో ధాన్యం అమ్ముకోవడానికి ఇబ్బందులు పడుతున్నామని వేలంగి గ్రామ సర్పంచ్ నీలిమ రాజేష్ పేర్కొన్నారు. ఎల్పి నెంబర్లు రైతులందరికీ ఒకటే ఇవ్వడం వలన అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేలంగి గ్రామంలో ఆదిగాందులకు సంబంధించిన భూమిని రెవెన్యూ అధికారులు ఆక్రమణదారుడికి అనుకూలంగా రీ సర్వేలో నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఇళ్ల పట్టాలు రానివారు మాత్రమే ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ టీ దుర్గాప్రసాద్ తెలిపారు. కుక్కల నిర్మూలన విష యంలో పంచాయితీలదే కీలకపాత్రని పశువైద్యాధికారి తెలిపారు. పంచాయతీ, వెటర్నరీ, స్వచ్ఛంద సంస్థల వ్యక్తులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎంఈఓ కృష్ణవేణి, జేఈ శైలజ, హౌసింగ్ ఏఈ నాగేష్ ఏవో సత్య, సూపరిటెంట్ నరసింహం, ఏపీ సత్యవతి, సర్పంచులు, ఎంపీటీసీలు, కోటమ నాయకులు పాల్గొన్నారు.

పీ నాయకంపల్లిలో ఎన్ఎస్ఎస్ వైద్య శిబిరం

విశాలాంధ్ర - గండేపల్లి : సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్‌చే స్పెషల్ క్యాంప్‌లో భాగంగా పి నాయకంపల్లి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశారు. ఈ క్యాంపులో రాజమహేంద్రవరంకు చెందిన డెల్టా హాస్పిటల్ సిబ్బంది డా కృష్ణవేణి (కన్ను), డా శిరీష (దంత) మరియు డా కృష్ణ బాబు (జనరల్ ఫిజిషియన్) సాధారణ వైద్య సేవలు అందించారు. ఈ క్యాంప్‌లో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా ఎం రఘునాథ్ మరియు సిహెచ్ రామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ స్పెషల్ క్యాంపు ఆదర్శవంతంగా గ్రామాభివృద్ధికి తోడ్పడే విధంగా వైద్య శిబిరం నిర్వహించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డా ఎ రమేష్ ఎన్ఎస్ఎస్ యూనిట్ సభ్యులను అభినందించారు.

"వికాస" ఆధ్వర్యంలో రేపు జాబ్‌మేళా

విశాలాంధ్ర - కాకినాడ : "వికాస" ఆధ్వర్యంలో ఈనెల 8న "వికాస" కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ"లో "జాబ్‌మేళా" నిర్వహిస్తున్నారు. ఈ జాబ్‌మేళాలో బోత్రాషిప్పింగ్ సర్వీసెస్‌కంపెనీలో టవర్ ఆపరేటర్, ఇండో ఎంఎం కంపెనీలో టెక్నీషియన్, డెక్కన్ కెమికల్స్‌లో ట్రైనీ (ప్రొడక్షన్ & మెకానికల్ మెయిన్‌టెనెన్స్), ఐసాన్ కంపెనీలో టెక్నీషియన్, టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీలో మొబైల్ ఆపరేటర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. ఈ ఉద్యోగాలకు ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా & బి టెక్ ఉత్తీర్ణులైన 40 సం.లోపు అభ్యర్థులు అర్హులు. వీరికి నెలకు రూ.12,000/- నుండి రూ. 20,000/- వరకు జీతం+ఇన్సెంటివ్స్, భోజనం, వసతి & రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈనెల 08వ తేదీ సోమవారం "వికాస కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ" వద్ద ఉదయం 9గం.లకు సర్టిఫికెట్స్ జెరాక్స్‌లతో హాజరుకావలెను. మరిన్ని వివరాలకు 7799376222 డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.వికాసజాబ్స్.కం సంప్రదించవలెను.

భీమేశ్వరాలయంలో సమాచార కమిషనర్ పూజలు

విశాలాంధ్ర - సామర్లకోట : పంచారామ క్షేత్రం అయిన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వరాలయంలో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రధాన సమాచార శాఖ కమిషనర్ చావలి సునీల్ ప్రత్యేక పూజలు చేశారు. భీమేశ్వర స్వామి దర్శనానికి కుటుంబ సమేతంగా విచ్చేసిన కమిషనర్‌కు ఆలయ అధికారి బళ్ళ నీలకంఠం, ఆలయ చైర్మన్ కంటే జగదీశ్ మోహన్‌ల ఆధ్వర్యంలో ఆలయ పండితులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు భీమేశ్వర స్వామిని, బాలా త్రిపుర సుందరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నంది మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేసారు. అనంతరం ఆలయ అధికారి స్వామి వారి ప్రసాదాలు, స్వామి వారి చిత్రపటం అందించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రెవెన్యూ డివిజినల్ అధికారి ఎస్ మల్లిబాబు, జిల్లా దేవాదాయశాఖ అధికారి కె నాగేశ్వరరావు, కాకినాడ తనిఖీదారు వి ఫణింద్ర కుమార్, పోలీసు, రెవెన్యూ శాఖ సిబ్బంది దేవస్థానం అర్చకులు, వేదపండితులు, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతి శృంగార వల్లభుడి ఆలయానికి పోటెత్తిన భక్తులు
-స్వామి వారికి రూ. 2.22లక్షల ఆదాయం

విశాలాంధ్ర - పెద్దాపురం : మండలంలోని తొలి తిరుపతి స్వయంభూ శృంగార వల్లభుడి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. ఆలయ చైర్మన్ మొయిళ్ల సంధ్య, ఈఓ వడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు ఎటు వంటి ఇబ్బందుల తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు, పురుషోత్తమాచార్యులు స్వామి వారిని పూలమాలికలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని వివిధ సేవల టిక్కెట్లు, అన్నదానం, కేశ ఖండన ద్వారా స్వామి వారికి 2,22,016 రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సుమారు 15 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకోగా 3500 మంది భక్తులకు ప్రసాద వితరణ అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యులు, గ్రామ సర్పంచ్ మొయిళ్ల కష్టమూర్తి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

గోరింటలో చిరు సంచుల క్షేత్ర ప్రదర్శన

విశాలాంధ్ర - పెద్దాపురం : మండలంలోని గోరింట గ్రామంలో శనివారం చిరు సంచుల క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఏరువాక కేంద్రం పెద్దాపురం రామకృష్ణ, కోటేశ్వరరావు పొలంలో ఆర్జీఎల్ 7045 వరి రకాన్ని చిరు సంచి ఇవ్వడం జరిగింది. ఆ చిరుసంచి రకంలో ఈరోజు పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఈ చిరు సంచి లక్షణాలను స్వయంగా రైతులకు వివరిస్తూ ఈ చిరు సంచి రకం గింజ బిపిటి రకం గింజ కన్నా కొంచెం మోటుగా ఉన్నట్లు అలాగే కాల పరిమితి కూడా బీపీటీ కన్నా 15 రోజులు ఎక్కువగా ఉన్నట్లు తెలియజేశారు. అయితే ఎక్కువగా ఈ ప్రాంతానికి స్వర్ణతో పాటు కోతకు వచ్చే రకాలు అందించాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలను రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సంజయ్ కుమార్ ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఏ సీతారామ శర్మ వ్యవసాయ పరిశోధన స్థానం పెద్దాపురం శాస్త్రవేత్త డాక్టర్ సుధీర్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర - జగ్గంపేట : కిర్లంపూడి మండలంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన కాకర అప్పన్న(48) శుక్రవారం రాత్రి అనుమానస్పదంగా భూపాలపట్నంలో మృతి చెందాడు. అటుగా వెళుతున్న ఆటో డ్రైవర్ ఇచ్చిన సమాచారం మేరకు హుటాహుటిన సిఐ వైఆర్ కే శ్రీనివాస్, కిర్లంపూడి ఎస్సై సతీష్ జగ్గంపేట ఎస్సై రఘునాథరావులు హుటాహుటిన సంఘటన ప్రాంతానికి తరలివెళ్లారు. మృతుడు అప్పన్న భూపాల పట్నంలోనే నివసిస్తున్నాడన్నారు. ఆయన తల్లిదండ్రు లకు ముగ్గురు సం తా నం కాగా ఈయ నకు వివాహం కాలేదు. సిఐ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

D.L.R.COLLEGE PG COURSES
(Affiliated to Adikavi Nannaya University)
G.MAMIDADA, PEDAPUDI MANDAL, KAKINADA DISTRICT, A.P, PIN-533344.
Website: http://www.dlrcollege.org; Mail: dlrcollege@gmail.com; Phone: 0884-2319568
UNFILLED & CATEGORY-B SEATS ADMISSIONS 2025-26
Few Unfilled & Management (Category-B) quota seats are available in both M.Sc.(Analytical Chemistry) and M.Sc.(Organic Chemistry) Courses. Eligible candidates may attend the institutional Spot Admissions in the college on or before 11-12-2025 with all original certificates & necessary fee.
Contact: 9676668111, 8790801999, 9949458251

వేమవరంలో పిఎసిఎస్ నూతన భవనం ప్రారంభం

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం రూరల్ మండలం వేమవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన పీఏసీఎస్ భవనాన్ని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, డిసిఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి, ఆర్డీఎస్ ప్రసాద్, కల్వకోలను తాతాజీ, నల్లా శ్రీధర్, మట్ట మహాలక్ష్మి ప్రభాకర్, సుధా చిన్న, కొప్పుల నాగమానస, లింగోలు పండు, గోపి పాల్గొన్నారు.

విశాలాంధ్ర డా॥ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

- భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం
- సీపీఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్

విశాలాంధ్ర - రాజోలు : భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని రాజోలు నియో జకవర్గం గొంది గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించి నివాళులర్పించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ పూలమాలవేసి ఘనం గా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అంబే ద్కర్ ఈ దేశానికి రాజ్యాంగం రాయటమే కాకుండా బడుగు బలహీన వర్గాల ప్రయోజనాలను, హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచారని, నేటి యువత అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. యువత గంజాయిలాంటి మత్తు పదార్థాలకు లోను కాకుండా ఉన్నతమైన చదువులు చదివి అభివృద్ధి చెందాలన్నారు. ప్రస్తుతం దేశంలోని ప్రజలు అభద్రతాభావంలో బ్రతుకుతున్నారని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని అన్నారు. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకిక విధానాలను కాపాడుకోవాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడం ద్వారా దళిత, బడుగు బలహీన వర్గాలకు ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటాయని, రిజర్వేషన్స్ కూడా సక్రమంగా అమలు జరగవని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీపీఐ రాజోలు నియోజక వర్గ సహాయ కార్యదర్శి చెల్లుబోయిన తాతారావు, దీపాటి గంగాచలం, డి చంద్రమోహన్, గేదెల తిరుపతి, చిట్టిబాబు, ఆదాము తదితరులు పాల్గొన్నారు.

చరిత్రకారుడు అంబేద్కర్ : మంత్రి సుభాష్

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లా డుతూ భారత రాజ్యాంగ నిర్మాత, మహిళా పక్షపాతి, మొదటి భారత దేశంలో న్యాయశాఖ మంత్రి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అంబేద్కర్ ప్రపంచ మేధావి భారతదేశ దశ దిశ సూచిం చిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దేశంలో ఈరోజు ఈ రిజర్వేషన్ల లబ్ధి పొందు తున్నారంటే రాజ్యాంగం గొప్పతనం అని అలాగే ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని పార్లమెంట్లో పోరాడి అందరికీ ఓటు హక్కు కల్పించారని ఆయన మన మధ్యలో లేకపోయినా ఆయన ఆశయాలు ఎప్పుడు సజీవంగానే ఉంటాయని యువత ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ ఆదర్శంగా నిలవా లని ఆయన అన్నారు. అంబేద్కర్‌కి నివాళులర్పించిన వారిలో మాజీ శాసనసభ్యులు చెల్లి వివేకానంద, రాష్ట్ర టీడిపి కార్యదర్శి గుత్తుల సాయి, చెల్లి అశోక్, తాడి నరసింహారావు, దొమ్మేటి రమణ కుమార్, కట్ట సత్తిబాబు, తాడి జానకిరామ్, చిక్కాల అంజిబాబు, గొల్లపల్లి గోపి, మిమ్మితి చిరంజీవి, యాళ్ల ఉదయ్, పిల్లి నాగరాజు, వీళ్ళ వీరస్వామి నాయుడు, రెడ్డి సుబ్బారావు, గుబ్బల శంకర్ దాస్, కాకి మాణిక్యం, నిమ్మకాయల విషు, కాశి లాజర్, నీతి పూడి వంశీ, మెండి కమల, బొక్క రుక్మిణి, వాసంశెట్టి అమ్మాజీ, కుడిపూడి మల్లేశ్వరి, కొండేటి వెంకటలక్ష్మి, రాజా, దాట్ల బాబు, రెడ్డి శ్రీను, పాయసం చిన్ని, ఎస్ఎంఎస్ ప్రసాద్, బూరుగు కళ్యాణ్, కర్రి దుర్గాప్రసాద్, చప్పిడి ప్రసాద్, ఎనమదల సుబ్బారావు, సీలం పండు, బొక్క త్రిమూర్తులు, చింతపల్లి రాజు, మొదలగువారు నివాళులర్పించారు.

ఎంఈఓ కార్యాలయంలో కానరాని అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర - అమలాపురం రూరల్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి రోజును కూడా అమలాపురం మండల విద్యాశాఖ అధికారి కార్యా లయంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూల మాలలువేసే తీరిక ఆ కార్యాలయ అధికారులకు, ఉద్యోగులకు లేకపోయిం దని బహుజన్ సమాజ్ పార్టీ అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొల మూరి మోహన్ బాబు విద్యాశాఖ అధికారి పైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సీపీఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర - ఆలమూరు : భారత రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం ఉదయం ఆలమూరు ఎస్‌సి కాలనీ నందు సీపీఐ ఆలమూరు మండలం సమితి ఆధ్వర్యంలో సీపీఐ ఆలమూరు మండల కార్యదర్శి యేసురాజు, అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి రవికుమార్‌లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు శామ్యూల్ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వారికి అప్పచెప్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రిజర్వేషన్‌లు దూరం చేస్తుందని ప్రభుత్వ రంగ సంస్థలు ను నష్టాల్లోకి నెట్టి కార్పొరేట్ సంస్థలకి అప్పచెప్పడాన్ని వ్యతిరేకిస్తున్నాము అలాగే ప్రైవేట్ సంస్థలలో కూడా రిజర్వేషన్‌లు అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు. వందేళ్ళ సీపీఐ పార్టీ శత వసంతాల వార్షికోత్సవాలు దేశం అంత ఘనంగా నిర్వహించుకుంటూ ఆ సందర్భంగా అలమూరులో డిసెంబర్ 26 సీపీఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాడు వందేళ్ళ వేడుకలు ఘనంగా జరుపుతామని కార్మిక, కర్షక, విద్యార్థి, మహిళా, యువజనలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ, ప్రజా నాట్యమండలి బృందం, ప్రముఖ న్యాయవాది సునీల్, దళిత సంఘాల నాయకులు రమణ, చిన్న, పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర - రామచంద్రపురం : భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం అనగా 6వ తేదీన రామచంద్రపురంలో మెయిన్ రోడ్‌లో గల అంబేద్కర్ విగ్రహనికి నివాళులర్పించడానికి భారత కమ్యూనిస్టు పార్టీ, ఎఐటియుసి, ప్రజా నాట్యమండలి కార్యకర్తలు కలిసి మున్సిపల్ కార్యాలయం నుండి అంబే ద్కర్ విగ్రహం దాకా ప్రదర్శనంగా వెళ్లి ముందుగా ఏఐటీయూసీ పట్టణ గౌరవ అధ్యక్షులు కెవిఆర్ కే రాజు, అధ్యక్షులు ఉండవిల్లి గోపాలరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి నాయకులుకెవిఆర్ కే రాజు, ఉండపల్లి గోపాలరావు, సిపిఐ నాయకులు పెద్దిరెడ్డి రాము మాట్లాడుతూ శ్రమజీవులు అం దరూ అంబేద్కర్ పోరాట చరిత్ర, ఆయన ప్రతిపాదించిన ప్రజాస్వామ్య సిద్ధాంతాన్ని అవగాహన చేసుకోవడానికి ప్రయత్నం చేయాలి అన్నారు. ఎందుకంటే గత కాలం కంటే ప్రమాదకరమైన పెట్టుబడిదారీ శక్తులు చేతుల్లో శ్రమజీవులు బానిసలుగా మారే పరిస్థితిలు ఉన్నాయన్నారు. ఉదాహరణకు భారతదేశ స్వాతంత్ర్యం ముందు నుంచి అనేక పోరాటాలు చేసి సాధించుకున్న 40 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోట్లుగా మార్చి కార్మికులకి, ఉద్యోగులకి గల హక్కులను నేడు ఉన్న ప్రభుత్వాలు, పెట్టుబడిదారులు కలిసి నాశనం చేస్తున్నారు. అంబేద్కర్ కోరుకున్నట్లుగా భారతీయ సమాజంలో ఆత్మగౌరవంతో సమాన హక్కులతో ప్రతి మనిషి జీవించేలా పరిస్థితులు ఉండాలని ఆయన రచించిన భారత రాజ్యాంగం ఉపయోగపడాలని భావించారు. నేడు పెట్టుబడిదారులకు లాభాలు సమకూర్చే విధంగా నేటి ప్రభుత్వాలు ఈజీ డూయింగ్ బిజినెస్ (కారు చౌకగా భూములు, ఖనిజ సంపద, నీరు, విద్యుత్తు రవాణా సౌకర్యాలు) పేరుతో దేశ సంపదను దోచిపె డుతున్నారు. కావున జరుగుతున్న దోపిడి, దుర్మార్గ పరిస్థితులను పై పోరాటాలు చేస్తూ మన దేశ ప్రజాస్వామ్య విధానాల్ని, రాజ్యాంగా కులను కాపాడటమే అంబేద్కర్ మహాశయుడికి ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. అలాగే దళిత నాయకులు కాటే సుబ్రహ్మణ్యం, కే కామేశ్వర రావు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావి ఆయన చిన్ననాటి నుండి సమాజ పరిస్థితులపై (కుల వ్యవస్థ, అంటరానితనం) సామా జిక న్యాయంకోసం పోరాటాలు చేస్తూ ఉన్నత చదువులు చదువుకుని భారత రాజ్యాంగాన్ని రచించి భారత ప్రజలకి అందించిన మహాను భావుడని అన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు ఎస్ శారదా దేవి, జి కృష్ణ, జి శ్రీను గోవిందులు అంబేద్కర్ మీద పాట పాడి కార్యక్రమం లో పాల్గొన్న నాయకులకు కార్యకర్తలను ఉత్సాహం పరిచారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు బి తారకేశ్వరరావు, వై నాగమణి, ఆర్ సత్తిబాబు, కే చంద్రరావు, మహమ్మద్ గౌస్, పట్టణ ట్రేడ్ యూనియన్ నాయకులు బండి సత్యనారాయణ, పిఎస్ నారాయణ, ఏ మాచర్లరావ్, సి అనిల్, అప్పారావు, ముత్యాల సుజాత, వి సత్యనారాయణ, కార్మికులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలకు అందరూ కృషి చేయాలి

విశాలాంధ్ర - పెదపూడి : కుల వ్యవస్థ, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాడిన భారతరాజ్యాంగా నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గొప్ప దార్శ నికుడని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, రాజ మహేంద్రవరంసిటీ, గోపాలపురం నియోజక వర్గాల పరిశీలకుడు అద్దంకి ముక్తేశ్వరరావు అన్నారు. కరకుదురులో వైఎస్సార్సీ అనపర్తి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాంబ త్తుల చంటి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి శనివారం నిర్వహించారు. ముక్తేశ్వరరావు, ఎంపీపీ కేతా తులసి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి నాగుమళ్ల వీరభద్రరావు, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి మండ రాజారెడ్డి, వైస్ ఎంపీపీ కరెడ్ల వెంకన్న బాబు, జిల్లా బీసీసెల్ కార్యదర్శి వాసంశెట్టి మాధవ, మం డల కన్వీనర్ గుత్తుల రమణ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై అంబేద్కర్ విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముక్తేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సాంబత్తుల చంటి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను పునాది గా చేసుకునే పార్టీ అధినేత వైఎస్ జగ న్మోహన్రెడ్డి ఐదేళ్ల పరి పాలన సాగించా రన్నారు. జగన్మోహన్రెడ్డి అంబేద్కర్ భావ జాలం భవిష్యత్ తరాలకు చేరాలనే ఉద్దే శంతో రూ.400 కోట్లు వెచ్చించి విజయవాడ నడిబొడ్డున 125 అడుగుల ఎత్తులో అంబే ద్కర్ విగ్రహం నిర్మించారన్నారు. అంబేద్కర్ పేరుతో ప్రత్యేక స్మృతివనం ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ కన్వీనర్ సుందరపల్లి వీరభద్రం, గ్రామ కన్వీనర్ పెమ్మనబోయిన గోవిందరాజులు, పార్టీ నాయకులు జుత్తుక వరప్రసాద్, చిట్టూరి సత్తిబాబు, ముప్పిడి సత్యనారాయణ, విప్పర్తి సుధాకర్, కనికెళ్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురంలో అంబేద్కర్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గ ఆలమూరు మండలం బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకుని ఆలమూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నివాళుల కార్యక్రమంలో ఎంపిడిఓ ఏ రాజు, ప్రముఖులు పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఏ రాజు మాట్లాడుతూ, భారతదేశంలోని అణగారిన, బలహీన వర్గాల హక్కుల రక్షణ కోసం జీవితాన్ని అర్పించిన భారత రాజ్యాంగ నిర్మాత డా బీఆర్ అంబేద్కర్ సేవలను ప్రతిఒక్కరూ గుర్తించి, ఆయన ఆశ యాలను బాధ్యతగా కొనసాగించాలని అన్నారు. అంబేద్కర్ సమాజం లోని వివిధ వర్గాలకు సమాన హక్కులు కల్పించి, భారత రాజ్యాం గానికి ఆర్థిక, రాజకీయ వ్యవస్థలకు పటిష్టమైన పునాదిగా నిలిచారని పేర్కొన్నారు. ఆయనను కేవలం ఒక వర్గానికి పరిమితం చేయకూడదని, అతని ఆదర్శాలు సమాజంలోని సమానత్వం, నిజా యతీ, న్యాయం వంటి విలువలకు మార్గదర్శకం అయ్యాయని గుర్తు చేశారు. ఎంపిడిఓ ఏ రాజు, బాధ్యత గల ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సమ సమాజ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు రాజ్యాంగపు మౌలిక హక్కులను గౌరవించి, అంబేద్కర్ ఆలోచనలను జీవితంలో అమలు పరచాలని అతను అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

బలహీనవర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ కృషి

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : బలహీనవర్గాల అభ్యున్నతికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కృషి ఎనలేనిదని ప్రత్తిపాడు సర్పంచ్ గుడాల విజయలక్ష్మి వెంకటరత్నం అన్నారు. శనివారం గ్రామ అభివృద్ధి అధికారి జ్యోతుల పద్మరాజు ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయలక్ష్మి వెంకటరత్నం మాట్లాడుతూ దేశం ఏర్పడిన తొలినాళ్లలో అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన ఆయన సమాజంలోని నిమ్న వర్గాల అభ్యున్నతికి ఎనలేని సేవలందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాకుర్రు గ్రామంలో అంబేద్కర్‌కు ఘననివాళులు

విశాలాంధ్ర - అమలాపురం రూరల్ : అమలాపురం రూరల్ సాకుర్రు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ముత్తా బత్తుల రమణ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ గుత్తుల చిరంజీవి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పం చులు ములపర్తి సత్య నారాయణ, చోల్లంగి సాయిబాబా, ఆకుల సత్యనారాయణ, సలాది రంగా రావు, అజ్జరపు శేషులు, నూకల సూర్య చంద్రరావు, బందారు వెంకన్న, చోల్లంగి సోమిశెట్టి, దొమ్మేటి సాంబయ్య, విప్పర్తి సత్య నారాయణ, నాగాబత్తుల సత్యనారాయణ, బొక్కా మూర్తి, బొంతు సత్యనారాయణ, పొలమూరి భూటా సింగ్, పొలమూరి సుబ్బారావు, ఈతకోట సంపతరావు, దొమ్మేటి మూర్తి, పొలమూరి సత్యనారాయణ, పొలమూరి రమణ, పొలమూరి వెంకటరామయ్య, పొలమూరి సురేష్, విప్పర్తి శ్రీనివాస్, ములపర్తి రాజకుమార్, నక్కా రాంబాబు, నక్కా రామక్రిష్ణ, పొలమూరి రత్న కుమార్, గొల్లపల్లి విజయ్, ములపర్తి వెంకన్న, నేదునూరి లక్ష్మణ్, ఊటాల దిలీప్, బొంతు రమేష్, ఊటాల రాజకుమార్ మరియు జిల్లా పరిషత్ స్కూల్ ఉపాధ్యాయులు ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పాశర్లపూడి లంక సొసైటీ చైర్మన్ వీరబాబుకి సత్కారం

విశాలాంధ్ర - మామిడికుదురు : మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమంలో భాగంగా పాశర్లపూడి లంక సొసైటీ చైర్మన్ అప్పన వీరబాబును ఘనంగా సత్కరించారు. బాడీలంక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, ఉపాధ్యాయులు వీర బాబును దుశ్శాలువాతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో లూటుకుర్రు సర్పంచ్ అడబాల తాత కాపు, ఉప సర్పంచ్ తోట రామచంద్రరావు, ఎంపిటీసీ నామన వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి మద్దాల కృష్ణమూర్తి, జనసేన నాయకులు విల్ల సుబ్బారావు, వానరాసి సూరిబాబు, అప్పన వెంకటేశ్వరరావు, అప్పన రామారావు, బోనం అబ్బులు, గ్రామ శాఖ అధ్యక్షుడు కడలి నూకరాజు, బాడీలంక పాఠశాల ఉపాధ్యాయులు చిక్కం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలు నిజం చేసుకోవాలి : ఎంపీడీఓ రాజు

విశాలాంధ్ర - ఆలమూరు : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గ ఆలమూరు మండలం బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకుని ఆలమూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నివాళుల కార్యక్రమంలో ఎంపిడిఓ ఏ రాజు, ప్రముఖులు పాల్గొన్నారు. ముం దుగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఏ రాజు మాట్లాడుతూ, భారతదేశంలోని అణగారిన, బలహీన వర్గాల హక్కుల రక్షణ కోసం జీవితాన్ని అర్పించిన భారత రాజ్యాంగ నిర్మాత డా బీఆర్ అంబేద్కర్ సేవలను ప్రతిఒక్కరూ గుర్తించి, ఆయన ఆశయాలను బాధ్యతగా కొనసాగించాలని అన్నారు. అంబేద్కర్ సమాజంలోని వివిధ వర్గాలకు సమాన హక్కులు కల్పించి, భారత రాజ్యాంగానికి ఆర్థిక, రాజకీయ వ్యవస్థలకు పటిష్టమైన పునాదిగా నిలిచారని పేర్కొన్నారు. ఆయనను కేవలం ఒక వర్గానికి పరిమితం చేయకూడదని, అతని ఆదర్శాలు సమాజంలోని సమానత్వం, నిజాయితీ, న్యాయం వంటి విలువలకు మార్గదర్శకం అయ్యాయని గుర్తుచేశారు. ఎంపిడిఓ ఏ రాజు, బాధ్యత గల ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సమ సమాజ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు రాజ్యాంగపు మౌలిక హక్కులను గౌరవించి, అంబేద్కర్ ఆలోచనలను జీవితంలో అమలు పరచాలని అతను అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ ప్రపంచ దేశాలకు ఆదర్శం

విశాలాంధ్ర - రాజోలు : సమ సమాజ నిర్మాణంలో బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచా రని రాజోలు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ గొల్లపల్లి అమూల్యా అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం నియోజక వర్గంలో పలుచోట్ల నిర్వహించిన కార్యక్రమంలో ఆమె కూటమి శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం, భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాం గంలో పొందుపరిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, టీడీపీ పెద్దాపురం నియోజకవర్గం పరిశీలకులు బోళ్ళ వెంకటరమణ, ఎంపీపీ కడలి శ్రీదుర్గా మోహన్, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరు చిన్నబాబు రాజు, విశ్వేశ్వరయపురం సర్పంచ్ చెల్లుబోయిన హెలీనా హరికృష్ణ, తాటిపాక సర్పంచ్ కోటిపల్లి రత్నమాల, రాజోలు పార్టీ ప్రధాన కార్యదర్శి చాగంటి స్వామి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నారుమడులు వేసే పంట చేలో ఉప్పునీరు : రైతుల ఆందోళన

విశాలాంధ్ర - అల్లవరం : దాల్వా నారుమడులు వేసేందుకు పంట చేలో ఉప్పునీరు ఉండడం వలన రైతులు ఆందోళన చెందుతున్నారు. అల్లవరం మం డలం కొమరగిరిపట్నం ఆయకట్టు పంట భూముల్లో ఉప్పునీరు ఉండడం వలన అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని రైతులు వాపోతున్నారు. ఇప్పటికె స్పందనలో అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యారని తెలుపుతున్నారు. సుమారుగా ఆయకట్టు పంట భూములు 400 ఎకరాలు నిరుపయోగంగా ఉండిపోతున్నాయని, చెరువులుగా కనబడుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నారుమడులు వేసేందుకు చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.

భక్తజనసంద్రంలో వాడపల్లి దివ్య క్షేత్రం

- వెంకన్న దర్శనం కోసం పోటెత్తిన భక్తులు
- కార్తీక మాసంలో గోవింద నామస్మరణతో మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కలియుగ వైకుంఠం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారికి శనివారం భక్తులు నీరాజనాలు సమ ర్పించారు. ఉదయం వేకువజామునే సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి నీరాజనం, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించి తనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. రాష్ట్ర నలుమూల నుండి కాలినడకన వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్‌రావు ఏర్పాటును పూర్తి చేసి పర్యవేక్షించారు. ప్రసాదం వితరణ కౌంటర్ల వద్ద పట్టే సమయంను అడిగి తెలుసుకుంటున్న దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, మజ్జిగ, ప్రసాద వితరణ, అన్నదానం నిర్వహించారు. ఆర్టీసీ అధికారులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా వివిధ రాష్ట్రాల నుండి ప్రత్యేక బస్సులు నడిపారు. వాడపల్లి కొత్త వంతెన వద్ద నుంచి దేవాలయం వరకు భక్తులను ఈ వాహనాల ద్వారా సిబ్బంది నిరంతరాయంగా తరలిస్తున్నారు. ఆలయంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరిం చాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర రావు, సూపరింటెంట్ పి రాంబాబు వర్మ, రాపాక శ్రీనివాస్, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, వచ్చిన భక్తులకు ఇబ్బం దులు తలెత్తకుండా సిఐ విద్యాసాగర్, ఎస్ఐఐ ఎస్ రాము తన సిబ్బందితో ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

జనార్ధన స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - ఆలమూరు : ఉమ్మడి జిల్లాలో ప్రఖ్యాతి గాంచిన నవ జనార్దన స్వామి ఆలయాల్లో ఒకటైన శ్రీశ్రీదేవి భూదేవి సమేత జనార్ధనస్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. ఆలయ విశిష్టతను పురస్కరించుకుని అనపర్తి మహేంద్రవాడ నుంచి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారాణల మధ్య భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా భక్తులు ఆలయ విశిష్టతను స్థానిక కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రాచీన చరిత్ర కలిగి నారద మహామునిచే ప్రతిష్టించబడ్డ ఈదేవాలయ గొప్పతనాన్ని ప్రసార మాధ్యమాల్లో తెలుసుకుని ఆలయానికి తరలి వచ్చినట్లు భక్త మహిళలు వ్యాఖ్యానించారు. స్వయంభుగా వెలసిన జనార్ధన్స్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. నాలుగు శనివారాలు, నాలుగు ప్రదక్షిణలు తమను విశేషంగా ఆకట్టుకుందని భక్తులు తెలిపారు.

అధిష్టానం గుర్తింపుతో సంయుక్త కార్యదర్శి పదవి పొందిన సందీప్

విశాలాంధ్ర-ఏలూరు: వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా చింతలపూడి నియోజకవర్గానికి చెందిన మాజీ లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్ నియామకం పట్ల ఈయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

యువ నాయకుడిగా పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొని ప్రజలకు సేవలందిస్తూ, బలమైన నాయకునిగా గుర్తింపు తెచ్చుకుంటున్న సందీప్ సేవలను అధిష్టానం గుర్తించి ఈ పదవి ఇవ్వటాన్ని స్వాగతిస్తున్నామని వైసీపీ నాయకులు పేర్కొన్నారు. కరోనా సమయంలో మిత్రదీప్ ఫౌండేషన్ ద్వారా ఈయన చేసిన సేవలు,పార్టీ నాయకునిగా,పార్టీ కార్యక్రమాలలో ఈయన కృషిని గుర్తించిన పార్టీ అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి పలుమార్లు ప్రశంసించడం జరిగిందని ఈయన అభిమానులు పేర్కొన్నారు.సంయుక్త కార్యదర్శి పదవిని చేపట్టిన సందీప్ నాయకత్వం పట్ల తాము ఎంతో నమ్మకంతో ఉన్నామని ఈ నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతగా విధులు నిర్వర్తించి పార్టీ అభివృద్ధికి ప్రజలకు అండగా ఉండాలని ఈయన అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

బూతు స్థాయి నుండి పార్టీ బలోపేతం

విశాలాంధ్ర -చింతలపూడి: తెలుగుదేశం పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేసే ప్రక్రియ చేపట్టామని పార్టీపరిశీలకులు లంక రత్నారావు పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో మండలంలోని కొన్ని బూతులలో పార్టీ పరిస్థితి బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై ఎమ్మెల్యే రోషన్ కుమార్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో సంక్షేమ పథకాల అమలు అభివృద్ధి కార్యక్రమాలపై కార్యకర్తల నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ కార్యకర్తలకు తెలియజేశారు. కార్యకర్తలు ప్రభుత్వ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు విస్తృత ప్రచారం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ ప్రతిష్ట పెంచేలా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.కార్యక్రమంలో టిడిపి మండల, పట్టణ అధ్యక్షులు బూతు కన్వీనర్లు యూనిట్ అధ్యక్షులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌ను మొదటి దశలోనే గుర్తించాలి

ఎమ్మెల్యే రాధాకృష్ణ

విశాలాంధ్ర- తణుకు: మొదట దశలోనే క్యాన్సర్ వ్యాధిని గుర్తించడం ద్వారా ప్రాణాపాయం నుంచి కాపాడుకో వచ్చునని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. అత్తిలి మండలం కొమ్మర గ్రామంలో అత్తిలి లైన్స్ క్లబ్ ,హైదరాబాద్ కు చెందిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సంయుక్త ఆధ్వర్యంలో కొమ్మర గ్రామంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్యాన్సర్ పై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకుంటే క్యాన్సర్ మహమ్మారిని తరిమికొట్ట వచ్చని అన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఇటువంటి స్క్రీనింగ్ పరీక్షలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు సిరగాని నాగేశ్వరరావు, కూటమి నాయకులు క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ పోటీలకు వైవిఎస్ఆర్ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-కైకలూరు: విజయవాడలోని శాతవాహన డిగ్రీ కళాశాల మైదానంలో డిసెంబర్ 4, 5 తేదీలలో కృష్ణ విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో స్థానిక వై వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కైకలూరు విద్యార్థుల జట్టు పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈనెల 10 నుండి 14 వరకు జేఎన్టీయూ కాకినాడ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించబడుతున్నాయి. ఈ పోటీలలో కృష్ణా విశ్వవిద్యాలయం జట్టు తరపున. కైకలూరు కళాశాల నుండి. బి.ఏ. ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఇంటి సాగర్ బాబు, బీ. కామ్. ద్వితీయ సంవత్సరం చదువుతున్న పూర్ణ సాయి. కృష్ణా విశ్వవిద్యాలయం జట్టులో స్థానం సంపాదించుకున్నారు. వీరి ఎంపికకు కృషిచేసిన కళాశాల వ్యాయామాత్యాపకులు శివ నాగరాజును కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై శ్రీలత అభినందించారు. అలాగే ఎంపికైన విద్యార్థులకు కళాశాల ప్రాంగణంలో అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.

ఐఎన్‌టిఎస్‌ఓ లెవెల్ - 1 పరీక్షలో భీమడోలు శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-భీమడోలు: స్థానిక భీమడోలు గ్రామంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఐ ఎన్ టి ఎస్ ఓ లెవెల్ - 1 పోటీ పరీక్షలలో 230 మంది పాల్గొనగా 155 మంది లెవెల్ - 2 కి అర్హత సాధించారు.ఈ విషయాన్ని తెలియజేయడం చాలా గర్వంగా ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ సోహిని అన్నారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల రీజినల్ ఇంచార్జ్ ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ పిల్లల్లో కృషి , పట్టుదల, ప్రోత్సాహం కలిగించే వినూత్న ప్రణాళికల వల్లే మా విద్యార్థులు ఇలాంటి విజయాలు సాధించగలుగుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సోహిని, ఏవో ముకేష్,డీన్ సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యత కలిగిన భోజనం పెట్టాలి

విశాలాంధ్ర - నిడమర్రు: విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకంలో అందిస్తున్న భోజనం నాణ్యత కలిగిన భోజనాన్ని పెట్టాలని నిడమర్రు విద్యాశాఖ అధికారి-2 యర్రంశెట్టి శేషగిరిరావు అన్నారు. శనివారం మండలంలో బువ్వనపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల ప్రగతిని పెంచడానికి కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంకు ఏసుబాబు, భారతి, కుమారి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర - కలిదిండి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. శనివారం కలిదిండి సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ అంబేద్కర్ స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేశారన్నారు. భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారని కొనియాడారు. వారి జీవన విధానం, ఆలోచన విధానం ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం ఆరుతెగలపాడు గ్రామంలో శబరిమలై వెళుతున్న అయ్యప్ప స్వాముల ఇరుముడులలో పాల్గొన్నారు. పెద్దలంక గ్రామంలో కొలువై ఉన్న శ్రీ పార్వతి సమేత శ్రీ నాగేశ్వర స్వామి,శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం నందు షష్టి ఉత్సవాలలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పోకల. జోగిరాజు, మాజీ ఏఎంసి చైర్మన్ వల్లనే శ్రీనివాస చౌదరి, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ల ఆంధ్రాజు. శ్రీనివాస్, ముద్దం. భోగేశ్వరరావు, పెటేటి. సత్యనారాయణ, చలపతి, మేడిశెట్టి. సీతారామాంజనేయులు, కూరెళ్ల ఏడుకొండలు, జాన్ రాజు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాడ వాడల అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర- పాలకోడేరు: పాలకోడేరు మండల వ్యాప్తంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని వివిధ రాజకీయ పార్టీ నాయకులు, అధికారులు అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత స్వతంత్రావనిలో ప్రజా స్వామ్య వ్యవస్థను పటిష్ట పరచడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దిక్సూచి అన్నారు. పలువురు దళిత నేతలు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల అణగారిన అంటరాని కులాల వారిగా పేరుందిన నిమ్న జాతుల వారు ఈరోజు హుందాతనం గా తిరుగుతున్నారంటే అది అంబేద్కర్ పెట్టిన బిక్ష అని, రాజకీయంగాను, సామాజికంగానూ, విద్యాపరంగాను, ఉద్యోగ పరంగాను అన్ని అంశాలలో ఎస్సీ, బీసీ, ఎస్టి సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం వల్ల ఆయా సామాజిక వర్గాలు అభివృద్ధి చెందాయని దీనికి కారణమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఆయా సామాజిక వర్గాలు రుణపడి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, దళిత నాయకులు, యువకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ క్రీడోత్సవాలు

విశాలాంధ్ర-కాళ్ళ : ఉపాధ్యాయ క్రీడోత్సవాలు కాళ్ల మండల పరిధిలో ఘనంగా నిర్వహించడం హర్షణీయమని జిల్లా విద్యాశాఖ అధికారి వి ఎస్ఎస్ఎన్‌బిఎల్ నారాయణ అన్నారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోపల్లెలో జరిగిన కాళ్ళ మండలం ఉపాధ్యా యుల ఆటల పోటీల్లో భాగంగా మహిళలకు త్రోబాల్,పురుషులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి వి ఎస్ ఎస్ ఎన్ బి ఎల్ నారాయణ పాల్గొని విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు డి. శ్రీనివాసరావు, పి.యేసుదాసు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మల, కాళ్ళ మండల ఉపాధ్యాయుని, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర -నరసాపురం: భారత రాజ్యాంగ శిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా నరసాపురం జనసేన పార్టీ కార్యాలయం, అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా పాల్గొని డా. అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ రాజ్యాంగ సేవలు, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. దేశ పురోగతికి ఆయన చూపిన మార్గదర్శకత్వం చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, కోటిపల్లి వెంకటేశ్వరరావు, మైల వసంతరావు, వలవల నాని, వాతాడి కనకరాజు, గంట కృష్ణ,వట్టిప్రోలు సతీష్, పెమ్మాడి సుధాకర్, కొల్లాబత్తుల వెంకటేశ్వరరావు, పోలిశెట్టి నళిని, దేసినీడి గంగాధర్, ఇదా జోస్సీ, నల్లి రాజేష్ , వాతాడి రమేష్, కొప్పాడి కనకరాజు, మాదం వాసు, ఓలేటి దేవి తదితరులు పాల్గొన్నారు.

పోలియోచుక్కలు తప్పక వేయించండి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఐదు సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేసే విధంగా వైద్య శాఖ సిబ్బంది అంతా కృషి చేయాలని బయ్యనగూడెం ప్రభుత్వ ఆసుపత్రి వైద్య అధికారి వి .సత్యనారాయణ తెలిపారు. ఈనెల 21వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం పై బయ్యనగూడెం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద శనివారం ఏఎన్ఎం లకు, ఆశా వర్కర్లకు, ఎమ్మెల్ హెచ్ పి లకు, అంగన్వాడి టీచర్లకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డనుండి ఐదు సంవత్సరాల వరకు ఉన్న చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి ఎం. గీతారాణి, ఆరోగ్య విస్తరణ అధికారి ఎల్ సుబ్రహ్మణ్యం, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మైసూర్ ఆశ్రమంలో జిఆర్ కే దంపతులు

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : కర్ణాటక రాష్ట్రం మైసూర్ ఆశ్రమంలో శ్రీశ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి కి పాదపూజ కార్యక్రమం పూలతో శనివారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ ,గీతాంజలి దంపతులు ఘనంగా నిర్వహించారు. దత్త జయంతి సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ఆయన ఆశీర్వాదం పొందారు .జి ఆర్ కె దంపతులను ఎక్కడో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుదీర ప్రాంతం నుండి ఇక్కడికి రావడం చాలా సంతోషకర విషయమని సచ్చిదానంద స్వామి అభినందించారని రవికుమార్ తెలిపారు. ఈ దంపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సచ్చిదానంద స్వామిని దర్శించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు జి ఆర్ కె దంపతులు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -జీలుగుమిల్లి : పేద ప్రజలకు అండగా నిలుస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో దోహదపడుతుందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. శనివారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11మంది లబ్ధిదారులకు గాను 11.76 లక్షలు విలువైన చెక్కులను అందజేసినట్లు తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి, పోలవరం, కొయ్యలగూడెం జనసేన మండల అధ్యక్షు లు పసుపులేటి రాము, గుణపర్తి చిన్ని, తోట రవి, నాయకులు సాయిబాబా, కన్నయ్య, శ్రీకాంత్, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

కాకి లక్ష్మికి సత్కారం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతిలో శనివారం కె ఎల్ యూనివర్సిటీలో నిర్వహించిన జాతీయస్థాయి సాంస్కృతిక విద్య ఉత్సవం ఉద్భవ్ - 2025 కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ కాకి లక్ష్మి పాల్గొన్నారు. రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా సత్కారాన్ని అందుకున్నట్లు ఆమె తెలిపారు. బడుగు బలహీన వర్గాల వారి కోసం కూటమి ప్రభుత్వం రాజకీయ రంగాలలో అనేక అవకాశాలు కల్పిస్తున్నదని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గిరిజన మహిళనైన తనను గుర్తించి రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ పదవిని తనకు ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని ఆమె తెలిపారు.

దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం పూర్ణిమ మెమోరియల్ హ్యూమన్ వెల్ఫేర్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామాల్లో నిరుపేదలకు దాత ట్రస్ట్ చైర్మన్ తులా ఆదినారాయణమూర్తి ఆర్థిక సౌజన్యంతో శనివారం 100 మంది పేదలకు నూతన దుస్తులు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తులా శీను, ప్రింటింగ్ ప్రెస్ రాజు, ఆయన స్నేహితులు పాల్గొన్నారు.

ప్రపంచమేధావి అంబేద్కర్ చిరస్మరణీయులు

మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బాబురావు

విశాలాంధ్ర-ముదినేపల్లి : ప్రపంచమేధావి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయులని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సేవా నాగజగన్ బాబురావు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతిని ముదినేపల్లి సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన వారిలో బాబూరావు , సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ భిక్షాలు , చిగురుకోటలో ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. మండలంలోని ఆల్లూరు, బొమ్మినంపాడు, సింగరాయపాలెం, వి రావిగుంట, పెదపాలపర్రు, కోడూరు, చినపాలపర్రు, పెయ్యేరు, కొర్రగుంటపాలెం, కొత్తపల్లి, వైవాక, గురజ తదితం గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అంబేద్కర్‌కు నివాళులు

విశాలాంధ్ర-మండవల్లి: మండవల్లి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. రమణ బాబు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎంపీడీవో రమణ బాబు మాట్లాడుతూ దేశ రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్ అందించిన విలువలు, సమానత్వం, న్యాయం మరియు స్వేచ్ఛభావాలను ప్రతి ఒక్కరూ కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల హక్కులు, కార్మిక చట్టాలు, మైనారిటీల సంక్షేమం కోసం చేసిన కృషి భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొని పాల్గొన్నారు.

ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ వర్ధంతి

కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల కుమారి

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర శాఖ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల్ కుమారి అధ్యక్షత వహించి కళాశాల ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పేర్కొన్న సమానత్వం, సామాజిక న్యాయం ఆచరణీయమైనవన్నారు. స్త్రీలు ఉన్నత విద్యావంతులుగా మారి ఉన్నత ఉద్యోగాలు పొందడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి మరువలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్క్ అధ్యాపకులు వెంకటరావు, గణేష్ కుమార్ డాక్టర్ జీవి శారదా దేవి, శ్రీనివాస్, డాక్టర్ చైతన్య డాక్టర్ పర్వీన్, రాణిదుర్గా పి.భాస్కరరావు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో ఆర్జీయూకేటీ నూజివీడు విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - నూజివీడు: ఆర్జీయూకేటీ, నూజివీడు విద్యార్థులు ఇటీవలి క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లలో అత్యుత్తమ విజయాలను సాధించారు.ఈ విజయాలు సంస్థ అందిస్తున్న బలమైన విద్యా ప్రాతిపదిక, నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాల ప్రభావాన్ని ప్రతిబింబిస్తున్నాయి.ప్రముఖ కోర్ మరియు సెమి కండక్టర్ సంస్థల నుంచి విద్యార్థులు ప్రతిష్టాత్మక ఆఫర్లను పొందారు.బీటెక్ థర్డ్ ఇయర్ ఈసీఈ విభాగానికి చెందిన విద్యార్థి టెక్సాస్ ఇన్స్ట్రుమెంట్స్ సంస్థలో ఎంపికై, నెలకు రూ.75 వేలు స్టైపెండ్ పొందనున్నారు. బీటెక్ థర్డ్ ఇయర్ ఈసీఈ నుంచి ముగ్గురు విద్యార్థులు, బీటెక్ ఫోర్ ఫియర్ కెమికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఏడుగురు విద్యార్థులు క్యాంపస్ ఇంటర్వ్యూలో ఎన్నికయ్యారు.క్యాంపస్ ప్లేస్మెంట్లో ప్రతిభ కనబర్చి ఉద్యోగాలు పొందిన విద్యార్థులను ఆర్జీయుకేటి రిజిస్ట్రార్, నూజివీడు క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య సంద్ర అమరేంద్ర కుమార్, పరిపాలనాధికారి డాక్టర్ లక్ష్మణరావు, అకడమిక్ డీన్ డాక్టర్ చిరంజీవి, ప్లేస్మెంట్ ఫ్యాకల్టీ ఇన్‌చార్జి డాక్టర్ చింతం నాయుడు, అధ్యాపకులు అభినందించారు.

రైతులు కు అవగాహన సదస్సు

విశాలాంధ్ర - నరసాపురం: మండలంలో ఎర్రంశెట్టి వారిపాలెం పంచాయతీలో హార్టికల్చర్ మామిడి తోట రైతులతో శని వారం గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ అధ్యక్షతన జరిగిన సభలో ఉండి కృషి విజ్ఞాన కేంద్రం హార్టికల్చర్ సైంటిస్ట్ బిందు ప్రవీణ్, ప్రియదర్శిని రైతులకు మామిడి తోటల సంరక్షణ మామిడి పూత నుండి కాయ దశ వరకు రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఏ దశలో ఏ మందులు వాడాలో రైతులకి దశలవారీగా మందులు మోతాదు వాడాలో రైతులకు తెలిపారు. కాయ దశలో కాయలకు సంరక్షణగా పేపర్ కవర్లు ప్రభుత్వం సబ్సిడీ రేటుతో రైతులకు ఇచ్చేలాగా ఏర్పాటు చేస్తామన్నారు. రైతులు విచ్చలవిడిగా మందులు వాడటం వలన పంట నష్టపోవడం జరుగుతుందన్నారు. పురుగుమందులు వాడేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ డి. రాజు, ఎంపీటీసీ ఆకన శ్రీదేవి చంద్రశేఖర్, నాగులు రాజు, సురేష్ ఆకన వెంకన్న, తేలగంశెట్టి సత్యనారాయణ, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

భావితరాలకు అంబేద్కర్ స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: బడుగు బలహీన వర్గాల వారి కోసం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి భావితరాలకు ఎంతో స్ఫూర్తిదాయకం అని మాల మహానాడు జిల్లా సెక్రెటరీ కరుటూరి చంటిబాబు పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు మండల అధ్యక్షుడు తొర్లపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు యూత్ అధ్యక్షుడు బొడ శేఖర్ బాబు, శూలం వెంకటరమణ, రాజేశ్వరరావు, వెంకట్రావు, తగరం కిరణ్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సత్కరించిన టీడీపీ నూతన కార్యవర్గం

విశాలాంధ్ర - నల్లజర్ల : తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం తెలుగుదేశం పార్టీ నూతన మండల కార్యవర్గ సభ్యుల సర్వసభ్య సమావేశం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మండల నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ను, గోపాలపురం ఏఎంసీ చైర్మన్ యద్దనపూడిబ్రహ్మరాజులను మండల పార్టీ నూతన కార్యవర్గం ఘనంగా సత్కరించారు.

జనసేన నాయకులు పరామర్శ

విశాలాంధ్ర - నల్లజర్ల : ఇంటికి పెద్ద దిక్కును కోల్పోవడం బాధాకరమని గోపాల పురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు అన్నారు. నల్లజర్ల మండలం ఆవుపాడు గ్రామంలో జనసేన నాయకులు అచ్యుత సీతారామయ్య తల్లి ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను జనసేన పార్టీ తరుపున పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఆవుపాడు గ్రామ సర్పంచ్ అచ్యుత సత్యనారాయణ, జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్ కవులూరి సత్తిబాబు, నల్లజర్ల సొసైటీ డైరెక్టర్లు గుడిసె శివకృష్ణ, జనసేన సీనియర్ నాయకులు రుద్ర శ్రీనివాస్ , జనసేన వీర మహిళలుసెంథిల్ కుమారి, తలారి సౌజన్య , తెలికచర్ల గ్రామ సర్పంచ్ చిట్టిబాబు, నల్లజర్ల జనసేన మండల కార్యదర్శి కొత్తపల్లి హరిబాబు ,చీపురుగూడెం జనసేన పార్టీగ్రామ కమిటీ అధ్యక్షులు గుండాబత్తుల వరుణ్ కుమార్, సింగరాజుపాలెం జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు దొండపాటి బాబు, అచ్యుత మల్లిక్ ,అచ్యుత నాగేశ్వరరావు, వామి చెట్టి నాగేశ్వరరావు, సేనం వెంకటేశ్వరరావు, ఆచ్యుత బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే ఆటోమేటిగ్గా ఫైన్

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : నగర పౌరుల భద్రత కోసం సీసీ కెమెరాల వ్యవస్థను మరింత పటిష్ట పరుస్తున్నట్లు కమిషనర్ రాహుల్ మీనా వెల్లడించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ట్రాఫిక్, రవాణా, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులతో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నగరంలో ట్రాఫిక్ రూల్స్ పాటించని వాహనాలను గుర్తించేందుకు అత్యాధునిక కెమెరాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు కూడళ్లలో ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రీడర్ రెడ్ లైట్ వయోలేషన్ డిటెక్షన్ కెమెరాల ఏర్పాటు, కమాండ్ కంట్రోల్ సెంటర్ తో వాటి కనెక్టివిటీ, పనితీరుపై సుదీర్ఘంగా చర్చించారు. వీటి ద్వారా ట్రాఫిక్ సిగ్నల్స్ జంపింగ్, హెల్మెట్, సీట్ బెల్టు లేకుండా డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడడం, ట్రిపుల్ రైడింగ్, అతివేగంగా వాహనాలు నడిపేవారికి ఆటోమెటిక్ గా జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అలాగే ఈ కెమెరాలను ఆర్టీజీఎస్‌తో అనుసంధానించడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఎస్ఈ(ఇంఛార్జి) రీటీ, డిప్యూటీ సిటీ ప్లానర్లు నాయుడు, పి.శ్రీనివాస్, సీఐ(ట్రాఫిక్) నబి, సీటీసీ ఇంఛార్జి రవితేజ, ఆర్టీవో అధికారులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : భారత రాజ్యాంగ రూపకర్త, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా జిల్లా బీజేపీ కార్యాలయంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తగరం సురేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ దేశానికి బాబా సాహెబ్ చేసిన సేవలు గుర్తించి ఆయనకు భారతరత్న ఇచ్చారని అన్నారు. తగరం సురేష్ మాట్లాడుతూ బాబా సాహెబ్ ఒక వర్గానికే నాయకుడు కాదు కార్మిక,మహిళా వర్గాలకు అనేక హక్కులను కల్పించారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రంగ బాబు, వైస్ ప్రెసిడెంట్ కందికొండ రమేష్, జిల్లా సెక్రటరీ స్వామి సూర్య కిరణ్,జిల్లా సెక్రటరీ పాతూరి రవి శంకర్,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పాలదుగుల శ్రీ విద్య, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మరుకుర్తి నరేష్ యాదవ్,ఓబీసీ మోర్చా పూర్వక అధ్యక్షుడు కాలేపు సాయి రామ్,ఎస్సీ మోర్చా పూర్వ అధ్యక్షుడు సుమన్ బాబు,ఎస్సీ నాయకుడు మట్టాడి రమణ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

విశాలాంధ్ర - అనపర్తి : ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏపీ ఎన్జీవో సంఘం కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా కమిటీ చైర్మన్ మీసాల మాధవరావు అన్నారు. అనపర్తి తాలూకా ఏ.పీ ఎన్జీ జిఓ సంఘ నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మీసాల మాధవరావు మాట్లాడుతూ పెండింగ్ డీఎలు, పిఆర్సి ఏర్పాటు తదితర సమస్యల పరిష్కారానికి రాష్ట్ర జే ఏసీ చైర్మన్ విద్యాసాగర్ నేతృత్వంలో ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయి అన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో ఏడు ఎన్జీవో యూనిట్లకు ధవలేశ్వరం, అనపర్తిలో ఎన్నికలు పూర్తయినట్లు తెలిపారు. జిల్లా కన్వీనర్ అనిల్ కుమార్, కో చైర్మన్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర జేఏసీ కార్యదర్శి వేణుమాధవరావు, జిల్లా ట్రెజరీ సంఘ ఉపాధ్యక్షులు విజయ్‌కృష్ణ, ధవలేశ్వరం అధ్యక్షులు జయకుమార్,ధర్మేంద్ర, చటర్జీ, తదితరులు పాల్గొన్నారు. అనపర్తి ఏపీ ఎన్జీవో సంఘ నూతన అధ్యక్షులుగా పి. శ్రీనివాసులు, సహ అధ్యక్షులుగా కే వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా చంద్రదీప్, కోశాధికారిగా సందీప్ కుమార్, ఉపాధ్యక్షులుగా మంగరాజు, రమాకాంత్ రెడ్డి, గంగాధరరావు, సంయుక్త కార్యదర్శులుగా నవీన్ కుమార్, చైతన్య, తరుణ్, మహిళా కార్యదర్శిగా కే దుర్గ భవాని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా నిడదవోలు యూనిట్ అధ్యక్షులు కె. నందీశ్వరుడు వ్యవహరించారు.

వాడవాడలా ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర - గోపాలపురం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు మండలంలోని పలు గ్రామాలలో పలు కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. శని వారం స్థానిక పెద్దగూడెం,చెక్ పోస్ట్ సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలదండలు వేసి వర్ధంతి వేడుకలు జరుపుకు న్నారు. తెదేపా సీనియర్ నాయకులు జేష్ఠ శ్రీధర్, గోపాలపురం టౌన్ ప్రెసిడెంట్ బూరెడ్డి వాసు తెదేపా గోపాలపురం మండల ప్రధాన కార్యదర్శి కొడవటి చిన్న వెంకటేశ్వరరావు, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గూడ హుస్సేన్, గోపాలపురం గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి బంటుమల్లి రవి, గోపాలపురం ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ దాసరి రత్నబాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నాయకులు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో అందరికీ సమాన హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. నేటి సమాజం అంబేద్కర్ ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలు నెరవేర్చే దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభ్యుదయ సేవా సంఘం యువత పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర - కరప : అంబేద్కర్ 69వ వర్ధంతిని మం డల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, ఎండిఓ జై శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో ఘనంగా జరి గింది. కరప మండల అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెండు గోవిందు, సవిలే రాజేష్, మాతా అప్పారావు, పురం సత్యప్రసాద్, శ్రీనివాస్, మోకా అశోక్, రాఘవ, తదితర నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - అమలాపురం : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అమలా పురం నల్లవంతెన వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులర్పించిన కోనసీమ జిల్లా వైయస్ఆర్సీపీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు బొమ్మి ఇజ్రాయిల్, కుడుపూడి సూర్యనారాయణరావు, ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్, రాజోలు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గొల్లపల్లి సూర్యారావు, అమలాపురం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్, రామచంద్రాపురం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్, అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు జక్కంపూడి విజయలక్ష్మీ, కాశి బాలమునికుమారి, వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, వైయస్ఆర్సీపీ ఎస్ఇసి మెంబర్స్ కుడుపూడి బాబు, కుడుపూడి భరత్, అమలాపురం నియోజకవర్గ పరిశీలకులు కర్రి పాపారాయుడు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - అమలాపురం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని అమలా పురం పట్టణంలోని నల్లవంతెన వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక

కార్యదర్శి మెట్ల రమణబాబు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, డిసిఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి, తిక్కిరెడ్డి నేతాజీ, ఆర్డీఎస్ ప్రసాద్, కంకిపాటి గోపి, నల్లా శ్రీధర్, కల్వకోలను తాతాజీ, అశెట్టి ఆదిబాబు, లింగోలు పండు, పిండి రాజా, కొప్పుల నాగ మానస, నల్లా అజయ్, భాస్కర్ల రామకృష్ణ, జంగా అబ్బాయి వెంకన్న, వలవల శివరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పెదపూడి : కుల వ్యవస్థ, అంటరానితనం, అస్పృశ్యత వంటి సామాజిక రుగ్మ తలకు వ్యతిరేకంగా పోరా డిన ధ్రువతార డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అనపర్తి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంటి అన్నారు. శనివారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సాంబత్తుల చంటి, వైసిపి నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంటి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను పునాదిగా చేసుకుని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పరిపాలన సాగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, ఎంపీపీ కేతా తులసి శ్రీనివాస్, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి మండ రాజారెడ్డి, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నాగమల్ల వీరభద్ర రావు, వైస్ ఎంపీపీ కర్రెడ్ల వెంకన్నబాబు, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి వాసంశెట్టి మాధవ, సుందరపల్లి వీరభద్రం తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విశాలాంధ్ర - అమలాపురం రూరల్ : శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ 69వ వర్ధంతి సంధ ర్భంగా బండారులంక గ్రామ పంచాయతీ ఆవరణలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహంకు బండారులంక గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత ఏడుకొండలు మరియు శ్రీశైల దేవస్థానం మాజీ పాలకవర్గ సభ్యులు మాజీ జెడ్పిటిసి చింతా శంకరమూర్తి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బండి సుబ్బారావు, కొల్లి అంబేద్కర్, ఈతకోట రాజేష్, పిచ్చిక వెంకన్న, కాశిన బాబీ, అడపా సోమరాజు, బళ్ళ చక్రవర్తి, కొండా సత్యనారాయణ రాజు, దంగేటి శ్రీరామ్, కొండా బ్రహ్మానందం, గోసంగి సూర్యనారాయణ, గంటి శ్రీను మరియు పంచాయతీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఐ పోలవరం : భారత రాజ్యాంగ నిర్మాత, పీడిత ప్రజల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబెద్కర్ 69వ వర్ధంతి ఐపోలవరం మండలపరిషత్‌లో జరి గింది. శనివారం మండలపరిషత్ ఆవరణలో గల అంబెద్కర్ విగ్రహానికి, మండల టీడీపీ అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు పూలమాలలు నివాళులు అర్పిస్తూ, కొవ్వొత్తులు వెలిగించి అంబెద్కర్ లాంటి యుగ పురుషులను ప్రతి ఒక్కరూ తప్పకుండా స్మరించుకోవాలని, భారతదేశానికి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుని, ఒక్క నిమిషంపాటు మౌనం పాటిస్తూ అశ్రునయనాలతో అంజలి ఘటించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రత్వత్వంతో వెలుగుతుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షులు బొంతు సత్యవర ప్రసాద్, తెలుగు రైతు సంఘం నాయకులు దంగుడు బియ్యం మోహన్, క్లస్టర్ కో ఆర్డినేటర్ నంబూరి సితా రామరాజు, బూత్ ఇంచార్జ్ కాశి చిరంజీవి, ప్రత్తి నాగబాబు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - సామర్లకోట : భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని సామర్లకోట పట్టణ పరిధి మండల పరిధిలో అంబేద్కర్ విగ్రహాలకు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 13వ వార్డు బలుసుల పేటలో దళిత నాయకుడు మరియు సీనియర్ కౌన్సిలర్ నేతల హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో సామర్లకోట తాహసిల్దార్ కే చంద్రశేఖర్ రెడ్డి, క్రైమ్ సీఐ అంకబాబు, విద్యుత్ శాఖ అధికారి ఎం రమేష్‌లు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గంగిరెడ్డి బలరామ్, వీఆర్వో నూతలపాటి లోవరాజు, రొట్టె అబ్బులు, బచ్చల ప్రకాష్‌లు పట్టణ పరిధిలో మండల పరిధిలో ఆయా నాయకులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

విశాలాంధ్ర - అనపర్తి: డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ చిరస్మరణీయులని, ఆయన ఆశయాలు కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షులు నల్ల చిన్నారావు పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రమైన అనపర్తిలో కెనాల్ రోడ్ లో ఉన్న అంబేద్కర్ 69 వర్ధంతి సందరరేగా దళిత నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షులు చిన్న రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, మహాన్యాయవాది, సామాజిక సంస్కర్త అంబేద్కర్ అని కొనియాడారు సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడి, సమానత్వం న్యాయం స్వేచ్ఛ వంటి విలువలను రాజ్యాంగంలో ప్రతిష్టించిన ప్రజ్ఞాశీలి అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నేతలు గారా తాతారావు, నందికోళ్ల సందీప్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పాలకొల్లు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని శనివారం, పాలకొల్లు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ వి.కే మల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. అధ్యాపకులు పొలమూరి ఆనందరావు, శ్రీ టీ హరిన్ కుమార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క ఔనత్యం గురించి ప్రసంగించారు. విద్యార్థినీ విద్యార్థులు అంబేద్కర్ మహనీయుడికి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎ ఎస్ ఎస్ రమణ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.

అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు

జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

విశాలాంధ్ర - ఏలూరు : జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం పిజిఆర్ యస్ అర్జీలు,22ఏ కేసులు, అడంగల్లు,ఇంటి స్థలాలు, రీ సర్వే, ఐవిఆర్ యస్ ఆక్రమణలు క్రమబద్ధీకరణ జి.ఓ.నెం. 30 ఆక్రమణలు, యంయస్ యంఇ పార్కులు, లోకాయుక్త, కోర్టు కేసులు, సిసిఆర్ సి కార్డులు మొత్తం 12 అంశాలుపై మండలాలు వారీగా సమీక్షించి, ప్రగతిలో వెనుకబడ్డ మండలాలు తహశీల్దార్లుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్ఱ?త సమయంలో లక్ష్యాలు పూర్తి చెయ్యకపోతే సస్పెండు చేస్తానని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి హెచ్చరించారు.ఈ సందరరేగా కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పిజిఆర్ యస్ అర్జీలు పరిష్కారంలో నిర్లక్ష్యం,అలసత్వం వహిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని,ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాలను అధికార్లు మనస్సు పెట్టి పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ప్రజలు నుండి అందిన ప్రతి ఫిర్యాదును అధికారులు అధ్యయనం చేసి ఫిర్యాదు ధారులు సంత ృప్తి చెందే విధంగా నాణ్యమైన పరిష్కారం చూపాలని అన్నారు. పిజిఆర్ యస్ అర్జీలు పరిష్కారంపై ఐ.వి.ఆర్. ఎస్ కాల్స్ ద్వారా ఫిర్యాదుదారులు నుండి సేకరించిన స్పందనపై ఫిర్యాదుదారులు సంత ృప్తి స్థాయి చాలా తక్కువగా ఉందని, అధికారులు ప్రత్యేక ద ృష్టి పెట్టి నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. కొంతమంది ప్రజా ఫిర్యాదులు పరిష్కారంపై నిర్లక్ష్యం వహిస్తున్నారని ఫిర్యాదులు పరిష్కారంపై పురోగతి లేకపోతే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఫిర్యాదుదారులతో మాట్లాడి పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు.సుమోటో క్యాస్ట్ వెరిఫికేషన్, జాయింటు ఎల్పిఎం, మ్యుటేషన్ సంబంధించిన పెండింగు కేసులను విచారణ చేసి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రీ సర్వేలో భాగంగా ఇళ్ల స్థలాలు, పంట పొలాలు సరిహద్దు కొలతల నిర్ధారణలో హెచ్చుతగ్గులపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, ఫిర్యాదు దారులతో స్వయంగా మాట్లాడి ఇటువంటి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ అంశాల ప్రగతిపై కూడా ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతుందని, ఆర్డీవోలు, తహశీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి సంబంధిత సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, నూజివీడు సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, ఏలూరు ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, జంగారెడ్డిగూడెం ఆర్డీవో యం.వి.రమణ, డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి, సర్వే ఏడి అన్సారీ, జిల్లా కలెక్టరేటు ఏవో యస్.వి.నాంచారయ్య, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, జిల్లా కలెక్టరేటు సూపర్డెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులు ప్రతిభను చాటాలి

విశాలాంధ్ర - భీమవరం : విభిన్న ప్రతిభావంతులు ధైర్యంగా ముందుకు నడవాలని, సాధారణ వ్యక్తులకు తీసిపోని విధంగా అన్ని రంగాలలో ప్రతిభను చాటాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో శనివారం డిఎన్ఆర్ కళాశాల ఆటల మైదానంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వేడుకల్లో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత విభిన్న ప్రతిభావంతులు కలెక్టర్ ను ఆహ్వానిస్తూ అందజేసిన పుష్పగుచ్చాలను ప్రేమ, ఆప్యాయతలతో పలకరిస్తూ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు ఏ రంగంలోనూ తక్కువ కాదనేది ఇప్పటికే చాలా సందర్భాల్లో రుజువైందన్నారు. దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు నడవాలని, మంచి భవిష్యత్తును పొందాలని సూచించారు. ప్రభుత్వానికి దివ్యాంగుల పట్ల ప్రేమ అనురాగాలు ఉన్నాయని, అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. వీటితోపాటు విభిన్న ప్రతిభావంతుల క్రీడా పోటీలను కూడా ఏర్పాటుచేసి ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు నడవాలని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాస్థాయి విభిన్న ప్రతిభావంతుల క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జండా ఊపి ప్రారంభించారు. అనంతరం ద్విచక్ర వాహనాల పోటీలు, రన్నింగ్, షాట్ పుట్ పోటీలను ప్రారంభించే స్వయంగా తిలకించి దివ్యాంగులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ అధికారి బి.రామ్ కుమార్, డిఎస్డిఓ ఎన్. మోహన దాసు, తహసిల్దార్ రావి రాంబాబు, ఆర్ పి డి యాక్ట్ కమిటీ సభ్యులు నందూరి రమేష్, అల్లాడే నటరాజ్, తోట రాము, సంపత్, కందుల సురేష్, రమణ, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు కళ్యాణి, ప్రసాద్, విభిన్న ప్రతిభావంతులు తదితరులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ కార్యక్రమంపై జూమ్ మీటింగ్

విశాలాంధ్ర- రాజమండ్రి సిటీ : రచ్చబండ కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం పై శనివారం బొమ్మూరు పార్టీ కార్యాలయం నుంచి తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలక ృష?, జిల్లా పరిశీలకులు తిప్పల గురుమూర్తి అధ్యక్షతన గూగుల్ మీట్ సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఏడు నియోజకవర్గల కో-ఆర్డినేటర్లు, ముఖ్య నేతలు జిల్లా పార్టీ కార్యవర్గం హాజరయ్యారు . తొలుత వేణు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రజలకు దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం త్వరగతిన పూర్తి చేసి ఈ నెల 10 వ తేదీన జిల్లా పార్టీ కార్యాలయానికి అందజేయాలనీ 13 వ తేది నాడు జిల్లాలోని ముఖ్య నాయకులతో కలిసి కేంద్ర పార్టీ కార్యాలయానికి పంపడం జరుగుతుందన్నారు.

ఉదయ భాస్కరరావు కుటుంబానికి టిడిపి నాయకుల పరామర్శ

విశాలాంధ్ర - నల్లజర్ల : తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గంనల్లజర్ల మండలం దూబచర్ల గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్వచ్ఛఆంధ్రమిషన్‌డైరెక్టర్. కూచిపూడి ఉదయ భాస్కర రావు తల్లి కూచిపూడి పుష్పావతి స్వర్గస్తులైనారు వారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హాజ్ కమిటీ డైరెక్టర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి షేక్ మీరా ఆయన వెంట టిడిపి నాయకులు ఉన్నారు.

కుటుంబ సమేతంగా తిలకించే చిత్రం "శంభాల"

-ఐఎస్టిఎస్ కళాశాలలో శంభాల మూవీ టీం సందడి

విశాలాంధ్ర - రాజానగరం : కుటుంబ సమేతంగా ప్రతిఒక్కరు తిలకించే చిత్రం "శంభాల" అని సినీ హీరో ఆది సాయికుమార్ అన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలంలోని తూర్పు గానుగూడెం గ్రామంలోనీ ఐఎస్టిఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల నందు శంభాల చిత్ర బ ృందం శుక్రవారం సందడి చేశారు.దీనిలో భాగంగా కళాశాల చైర్మన్ కళ్లెం ఉపేందర్ రెడ్డి చిత్ర టీంకు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందజేశారు.శంభాల చిత్రం మంచి విజయం సాధించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో హీరో ఆది సాయికుమార్,హీరోయిన్ అర్చన,ఇంద్ర నీల్ మరియు సినిమా బ ృందం విద్యార్థులు కలిసి చిత్రంలోని పాటలకు డాన్సులు వేశారు. విద్యార్థులు సెల్ఫీలు కోసం ఎగబడ్డారు.దీంతో కాసేపు కళాశాల ప్రాంగణం జోష్ వాతావరణం సంతరించుకొంది. ఈ సందర్భంగా హీరో ఆది సాయికుమార్ మాట్లాడుతూ ఐఎస్టిఎస్ కు రావడం ఆనందంగా ఉందన్నారు.శంభాల మూవీ 1980వ దశకంలో ఒక ఉల్కాపాతం అత్యంత మూఢనమ్మకాలు ఉన్న శంభాల గ్రామంలోకి దూసుకెళ్లినప్పుడు, సంతరించుకున్న సంఘటనలతో హారర్ మరియు సోషల్ ఫాంటసీ కథతో భామ్ మరియు అబినాష్ బిక్రమ్ షా రాసిన స్క్రీన్ ప్లే నుండి మిన్ బహదూర్ భామ్ దర్శకత్వంలో చాలా చక్కగా సినిమా వచ్చిందన్నారు. కుటుంబ సభ్యులతో ఇంటిల్లిపాది థియేటర్ కి వెళ్లి సినిమాని చూడాలని కోరారు. హీరోయిన్ అర్చన మాట్లాడుతూ డిసెంబర్ 25 వ తేదీన ఉభయ తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా మూవీ భారీ అంచనాలతో విడుదల అవుతుందని,ప్రతిఒక్కరు తప్పకుండా సినిమా చూడాలని కోరారు.ఇంద్రనీల్ తో సినిమా డైలాగ్స్ తో అందర్నీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, సినిమా బ ృందాన్ని ఉత్సాహంగా స్వాగతించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజశ్రీ, ఏవో ,హెచ్వోడి లు తదితరులు పాల్గొన్నారు.

ఇదేం న్యాయం

బాణాపురం బాలిక తల్లి ఆవేదన

విశాలాంధ్ర - ఐ పోలవరం : సభ్యసమాజం తలదించుకొనే సంఘటన నెలరోజులు క్రితం ఐ పోలవరం మండలం బాణాపురం గ్రామంలో జరిగిన విషయం, రాష్ట్రం వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. బాణాపురం గ్రామానికి చెందిన ఐదోతరగతి చదువుతున్న బాలికను, అదే గ్రామానికి చెందిన రాయపురెడ్డి బాబీ లైంగికంగా వేధించడంతో బాలికతల్లి ఫిర్యాదుతో బాలికపై జరిగిన ఉదంతం బాహ్య ప్రపంచానికి తెలిసి వచ్చింది. దీంతో జరిగిన సంఘటనపై విచారణ చేసిన పోలీసులు, బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన రాయపురెడ్డి బాబిని అరెస్టు చేసి జైలుకు పంపించారు. ఇటీవల జైలు నుండి బెయిల్ పై వచ్చిన రాయపురెడ్డి బాబి అక్కడ, ఇక్కడ బాలికతల్లి పెట్టిన కేసు నిలవదు, ఇద్దరం రాజిపడిపోయాము ఆమెకు డబ్బులు ఇస్తాం అంటూ అనోటా, ఇనోటా చెప్పడం మా ద్రుష్టికి వచ్చిందంటూ శనివారం బాలికతల్లి మురమళ్ళ అంబెద్కర్ విగ్రహం సాక్షిగా మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసులు, రాజకీయనాయకులు కుమ్మక్కై నిందితుడు బాబీకు సరైన శిక్షవేయించలేదు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. నా కూతుర్ని చిన్నపిల్ల అని కనికరం లేకుండా అన్యాయంగా లైంగికంగా వేధించిన రాయపురెడ్డి బాబీని అప్పుడే బెయిలుపై వదిలివేయడం చాలా బాధగా ఉందాన్నారు. నా కూతురు విషయంలో నాకు, నా కూతురుకి సరైన న్యాయం జరగలేదని మీడియా ముందు తెలిపారు.

శ్రీ కోదండ రామాలయంలో వద్ద ధనుర్మాస ఉత్సవరాట ప్రతిష్ట

విశాలాంధ్ర - గుడివాడ : శ్రీ కోదండ రామాలయంలో వార్షిక ధనుర్మాస ఉత్సవరాట ప్రతిష్టను కమటి పెద్దలు ప్రారంభించారు. శనివారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద గల శ్రీ కోదండ రామాలయంలో 81 వ వార్షిక ధనుర్మాస ఉత్సవాల రాట ప్రతిష్టా పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ అధ్యక్షులు డొక్కు రాంబాబు మాట్లాడుతూ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 80 ఏళ్లుగా శ్రీ కోదండ రామాలయంలో పెద్ద ఎత్తున ధనుర్మాస ఉత్సవాలు నిర్వహిస్తునమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ లంకదాసరి ప్రసాదరావు, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చంటి, కార్యదర్శి దారపురెడ్డి ప్రసాద్, సభ్యులు రామకృష్ణ, కృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

దొండపాడు మోటూరు రహదారి పనులకు ఎమ్మెల్యే వెనిగండ్ల శంకుస్థాపన

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ నియోజకవర్గ పరిధిలో రూ.18 కోట్లతో ఆర్అండ్‌బి రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. శుక్రవారం సాయంత్రం గుడివాడ రూరల్ మండలం దొండపాడు - మోటూరు రహదారికి రూ.2 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎనర్జీఎస్, జిల్లా పరిషత్, సిఎస్ఆర్ నిధులు కోట్లాది రూపాయలతో పెద్ద ఎత్తున రహదారుల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, పంద్రాజు సాంబయ్య, నిమ్మగడ్డ సత్యసాయి, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.